ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 59 | శుక్రవారం 28 నవంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## దేవతల రాజధాని అమరావతిని మించి ఆంధ్రప్రదేశ్

# రాజధాని నిర్మాణం



**భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువలేం...**

**అమరావతిలో శ్రీవారి ఆలయానికి చంద్రబాబు శంకుస్థాపన..**

**రెండుదశల్లో రూ.260 కోట్లతో నిర్మిస్తామని ప్రకటన..**

**అమరావతి, నవంబర్ 27:**

దేవతల రాజధాని అమరావతి అయితే... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం నిర్మించుకుంటున్న రాజధాని అంతలా ఉంటుందని అన్నారు. అన్ని అడ్డంకులు అధిగమించి ముందుకు సాగుతున్నామని అన్నారు. రాజధానిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ప్రారంభించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ యుగంలో ఏపీలో అవతరించారన్నారు. 2019లో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పం చేశామని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి పేరు పెట్టినప్పుడే వేంకటేశ్వర స్వామి తన ద్వారా సంకల్పించారని తెలిపారు. ఇక్కడి రైతాంగం 29 వేల మంది 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందం గా ఇచ్చారని.. వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఆ సంకల్పాన్ని వేంకటేశ్వర స్వామి కల్పించారన్నారు. కృష్ణానది తీరాన పవిత్రమైన శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మితమైందని తెలిపారు. 1983లో తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. 2003లో ప్రాణదానం కార్యక్రమాన్ని

మిగతా 2లో



## విదేశీయులకూ ఓటుహక్కా..!

### సుప్రీం కోర్టు ఆశ్చర్యం



**న్యూ ఢిల్లీ, నవంబర్ 27 :**

భారత్ లోని వివిధ రాష్ట్రాల్లో, ముఖ్యంగా దేశ సరిహద్దు రాష్ట్రాల్లో అక్రమంగా చొరబడిన విదేశీయులు ఇక్కడ ఆధార్ కార్డు సంపాదించుకుని ఓటు హక్కు కూడా పొందుతుండటం పై సుప్రీంకోర్టు ఇవాళ ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇలా ఆధార్ కార్డు ఉంటే చాలా, (మిగతా 2లో)

### ఢిల్లీ కాలుష్యంపై

## సిజెఐ ఆందోళన



**న్యూ ఢిల్లీ, నవంబర్ 27 :**

ఢిల్లీ కాలుష్యం పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. వెంటనే స్వచ్ఛమైన గాలి వచ్చేలా తాము ఏం (మిగతా 2లో)

### కర్ణాటక సిఎంగా

## తెరపైకి కొత్త పేరు



**న్యూ ఢిల్లీ, నవంబర్ 27 :**

కర్ణాటకలో రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు సీఎం పదవిలో సిద్ధరామయ్యను కొనసాగించాలా లేక మార్చాలా అన్నది తెలియడం (మిగతా 2లో)

# టిటిడి అధికారి అరెస్టు

**కల్తీ నెయ్యిపై విచారణ జోరు..**

**10కి చేరిన అరెస్టుల సంఖ్య..**

**కొనుగోలు విభాగపు జిఎంను విచారణ..**





**తిరుమల, నవంబర్ 27 :**

ఏపీలో గత వైసీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ కల్తీ జరిగిందన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆదేశాల్ మేరకు జరుగుతున్న సీబీఐ సిట్ దర్యాప్తులో ఇవాళ మరో కీలక పరి ణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటివరకూ లడ్డూ తయారీ కోసం నెయ్యి, ఇతర పదార్థాలు సరఫరా చేసిన కాంట్రాక్టర్లపై మాత్రమే ఫోకస్ పెట్టి అరెస్టులు చేస్తున్న సీబీఐ.. ఇవాళ మాత్రం తొలిసారి ఓ టీటీడీ అధికారిని అరెస్టు చేసింది. దీంతో ఈ వ్యవహారం దేవస్థానంలో కలకలం రేపుతోంది. తిరుమల కల్తీ నెయ్యి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు జరుపుతున్న సీబీఐ.. ఇవాళ తొలిసారిగా ఓ టీటీడీ అధికారిని అరెస్టు చేసింది. టీటీడీ కొనుగోలు విభాగంలో జీఎంగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యాన్ని సీబీఐ అరెస్టు చేసింది. దీంతో తిరుమల కల్తీ నెయ్యి కేసులో అరెస్టుల సంఖ్య పదికి చేరింది. ఇప్పటికే టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని, మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డిని సిట్ విచారించింది. అలాగే వైవీ సుబ్బారెడ్డి మాజీ వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను అరెస్టు చేసిందిగత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీకి ఇతర రాష్ట్రాల డెయిరీలకు నెయ్యి సరఫరాకు టీటీడీ (మిగతా 2లో)

# ప్రత్యక్ష పోరుకు సిద్ధం

**ప్రభుత్వ నిర్ణయాలపై వైసీపీ ప్రత్యక్ష పోరు..**

**రైతుల సమస్యలపైనా ఉద్యమం..**

**వైసీపీ ముఖ్య నేతల సమావేశంలో జగన్**



**తాడేపల్లి, నవంబర్ 27 :**

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ సీఎం జగన్ మరో అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పైన ఇక ప్రత్యక్ష పోరు ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా ప్రస్తుతం మెడికల్ కాలేజీల పైన పార్టీ చేస్తున్న పోరాటంతో పాటుగా రైతుల సమస్య పైన ఉద్యమం తప్పదని హెచ్చరించారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో జగన్ ఈ మేరకు స్పష్టత ఇచ్చారు. ఇక.. జనవరి నుంచి జగన్ జిల్లాల యాత్రకు సమాయత్తం అవుతున్నారు.మాజీ సీఎం జగన్ పులివెందులలో మూడో రోజు పర్యటిస్తున్నారు. ప్రజాదర్బార్ నిర్వహించారు. పలువురు స్థానికులు.. పార్టీ నేతలతో వారి సమస్యల పైన ఆరా తీసారు. నష్టపోయిన రైతులను పరామర్శించారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యంగా చేస్తే మరో పోరాటం తప్పదని జగన్ తేల్చి చెప్పారు. అదే విధంగా పార్టీ నేతలతోనూ కీలక వ్యాఖ్యలు చేసారు. మెడికల్ కాలేజీల పైన (మిగతా 2లో)

### ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగా

# దివ్యాంగులకూ రక్షణ

### కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం



**న్యూ ఢిల్లీ, నవంబర్ 27 :**

దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారిని కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది.(మిగతా 2లో)

### ఉద్యోగ పెన్షనర్లకు

# శుభవార్త

### ఆరోగ్యపథకం ప్రయోజనాలపై కీలక నిర్ణయం



**అమరావతి, నవంబర్ 27 :**


ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులు, వారి కుటుంబ సభ్యులకు ఇవాళ కూటమి సర్కార్ మరో శుభవార్త చెప్పింది. కొన్నేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకం ప్రయోజనాలు తమకు అందడం లేదని గగ్గోలు పెడుతున్న వీరికి ప్రయోజనం కలిగే విధంగా ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ జీవో కూడా జారీ చేసింది. దీంతో 24 లక్షల మందికి ప్రయోజనం కలిగే అవకాశం ఉంది.ఏపీలో ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ స్కీం( ఇహెచ్ఎస్) నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, లోపాలను గుర్తించి తగు పరిష్కార మార్గాలను సూచించడానికి ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. గత నెలలో ఉద్యోగ సంఘాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ కమిటీని ఏర్పాటు చేశారు.ఇహెచ్ఎస్ అమలుకు సంబంధించి కొన్ని సమస్యల్ని ఉద్యోగ సంఘాల నాయకులు గతనెలలో మంత్రుల కమిటీ , (మిగతా 2లో)

### శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన

# దిత్వాహ్ తుఫాన్

### మత్స్యకారులను అప్రమత్తం చేసిన అధికారులు

### ఎపిలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక




**విశాఖపట్నం, నవంబర్ 27 :**

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని(మిగతా 2లో)

### రైతులపై వైకాపా

# మొసలి కన్నీరు

### రైతులకు ఇబ్బందిలేకుండా ధాన్యం సేకరణ

### 24 గంటల్లో రైతులకు డబ్బు.. మంత్రి నాదెండ్ల



**అమరావతి, నవంబర్ 27 :**

ఐదేళ్ల పాటు రైతులను కనీసంగా కూడా పట్టించుకోని వైకాపా ఇప్పుడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం వింతగా ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ధాన్యం సేకరణ మొదలు, వారికి వివిధ రకాల సాయం అందించడంలో గత ఐదేళ్లలో ఎలా (మిగతా 2లో)

# తెరపైకి కొత్త పేరు

(మొదటి పేజీ (తరువాయి)

లేదు. రెండున్నరేళ్లు సీఎం పదవిలో ఉన్న సిద్ధరామయ్యను తప్పించి మిగిలిన రెండున్నరేళ్లు తనను సీఎం చేయాలని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పట్టుబడుతున్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత సీబీఐ, ఈడీ కేసుల్ని సాకుగా చూపి శివకుమార్ ను తాత్కాలికంగా పక్కనబెట్టిన కాంగ్రెస్ కు ఈసారి మాత్రం ఆ పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు అధిష్టానం కర్నాటక విషయంలో పలు ఆప్షన్లను పరిశీలిస్తోంది. ముందుగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లను ఢిల్లీకి పిలిపించాలని సన్నాహాలు చేస్తోంది. అలాగే రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ డ్రామాపై అధిష్టానం సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో చోటుచేసుకుంటున్న పరిణామాలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఢిల్లీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సిద్ధు, డీకేఎస్ వర్గాలు తమ స్థానాలను పటిష్టం చేసుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాలు, ఎమ్మెల్యేలు తరచూ ఢిల్లీకి రావడం ఇబ్బందికరంగా మారిందంటున్నారు. ఈ నేపథ్యంలో అధిష్ఠానం త్వరలో జరిగే భేటీలో ప్రధాన అజెండా ఇరువురు నేతలను తమ వర్గాలను అదుపులో ఉంచుకోవాలని ఆదేశించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించేలా బహిరంగ ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేయనున్నారు. అయితే కర్ణాటక నాయకత్వ సమస్యపై తుది నిర్ణయం రాహుల్ గాంధీదేనని కాంగ్రెస్ సీనియర్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే అధిష్టానం కోర్ కమిటీలో ఉన్న ఆరుగురిలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రణదీప్ సింగ్ సూర్జేవాలా డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రి చేయాలనే ఆలోచనకు మొగ్గు చూపుతున్నారని న్యూస్18 వెల్లడించింది. కానీ రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ మాత్రం సిద్ధరామయ్యను పూర్తికాలం కొనసాగడానికి అనుకూలంగా ఉన్నారని తెలిపింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాత్రం దీనిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. మరోవైపు జనవరి-మార్చికి ముందు నాయకత్వ మార్పు లేదా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండదని కాంగ్రెస్ ఉన్నత స్థాయి వర్గాలు చెప్తున్నాయి. అటు కర్నాటకలో నెలకున్న సంక్షోభం నేపథ్యంలో ఖర్గే పేరును కూడా ఆయన వర్గం సీఎంగా తెరపైకి తెస్తోంది. అయితే ప్రస్తుతానికి కాంగ్రెస్ ఎలాంటి దూకుడు నిర్ణయం తీసుకున్నా వచ్చే ఎన్నికలపై కచ్చితంగా ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలిస్తున్న ఆప్షన్లలో ప్రస్తుతానికి ఇరువర్గాలు శాంతంగా ఉండాలని, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చాక అప్పుడు నాయకత్వ మార్పుపై చర్చిద్దామమని ప్రతిపాదించే అవకాశముంది. అలాగే రెండో ఆప్షన్ గా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత రహస్య సమావేశం పెట్టి మార్చిలో బడ్జెట్ తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకుంటామని చెప్తారు. మూడవ ఆప్షన్ గా ప్రస్తుతానికి అధికార మార్పిడి ఉండదు. అయితే 2028 ఎన్నికల కోసం ప్రణాళిక, అమలు, ప్రచార వ్యూహం, నాయకత్వాన్ని శివకుమార్ చూసుకునేందుకు సిద్ధరామయ్య అంగీకరించాలి. నాలుగో ఆప్షన్ గా నాయకుడిగా ఖర్గేను ఏఐసీసీ ఛీఫ్ గా కొనసాగించా లేక సీఎంను చేయాలా అనేది పరిశీలిస్తారు. ఐదో ఆప్షన్ గా ఖర్గే కర్ణాటక సీఎంగా, సిద్ధరామయ్య ఢిల్లీలో రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా మారతారు.

# దిత్వాహ్ తుఫాన్

(మొదటి పేజీ (తరువాయి)

ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులు తోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇక 30వ తేదీన నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలో పూర్తిగా భిన్న పరిస్థితులు ఉన్నాయి. మొన్నటి వరకు తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. కానీ గత నాలుగు రోజులుగా ఈ తీవ్రత తగ్గింది.

# విదేశీయులకూ ఓటు హక్కా..!

(మొదటి పేజీ (తరువాయి)

విదేశీయులైనా ఓటు హక్కు ఉంటుందా అని అత్యున్నత న్యాయస్థానం ధర్మ సందేహం వ్యక్తం చేసింది. ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ప్రశ్న వేసింది. వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణకు ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ ను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై ఛీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఈ సందర్భంగా ఆధార్ కార్డు దేశ పౌరసత్వానికి పూర్తి ఆధారం కాదని మరోసారి స్పష్టం చేసింది. అందుకే తాము ఓటు హక్కు కల్పించేందుకు ఆమోదిస్తున్న పత్రాల జాబితాలో దీన్ని కూడా చేర్చాలని తాము ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. స్వయంగా ఆధార్ చట్టమే ఇది పౌరసత్వానికి ఆధారం కాదని చెబుతున్న విషయాన్ని గుర్తుచేసింది. ఓటర్ల జాబితాలో పేరు తొలగించేముందు నోటీసు ఇవ్వాల్సిందేనంది. తమిళనాడు, కేరళ , పశ్చిమ బెంగాల్‌లలో ఎస్ఐఆర్ ను ప్రత్యేకంగా సవాలు చేస్తున్న పిటిషన్లను విచారించడానికి సుప్రీంకోర్టు షెడ్యూల్‌ను నిర్ణయించింది. డిసెంబర్ 1 లోగా వీటిపై స్పందనలను దాఖలు చేయాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. పిటిషనర్లు తమ వాదనలను దాఖలు చేయవచ్చని, ఆ తర్వాత తాము నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. మరోవైపు ఎస్ఐఆర్ ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై వాదించిన పిటిషనర్ల న్యాయవాది కపిల్ సిబల్.. ఎస్ఐఆర్ సాధారణ ఓటర్లపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందని, వీరిలో చాలా మంది నిరక్షరాస్యులు అని ఆయన అన్నారు.

# సిజెఐ ఆందోళన

(మొదటి పేజీ (తరువాయి)

ఆదేశించగలమని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు న్యాయస్థానాలు ఎలాంటి అద్భుతాలు చేయలేవని అభిప్రాయపడ్డారు. ఢిల్లీ కాలుష్యంపై అత్యవసరంగా కేసు విచారణ జరపాలని పిటీషనర్ తరపు న్యాయవాది కోరారు. ఈ క్రమంలో ఢిల్లీ కాలుష్యంపై జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. ఢిల్లీ కాలుష్య సమస్య ఏంటనేది అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఏ ఒక్క కారణంతో ఈ పరిస్థితి రాలేదని పేర్కొన్నారు. పొగమంచుకు కారణమవుతున్న అంశాలను సమగ్రంగా అంచనా వేయగలిగేది సైంటిస్టులు మాత్రమేనని తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం ఏయే కమిటీలను ఏర్పాటు చేసిందో, ప్రతి ప్రాంతంలో ఏ పరిష్కారాలు సాధ్యమో స్టడీ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్యం నివారణ కోసం దీర్ఘకాలిక పరిష్కారం అవసరమని తెలిపారు. ఈ కాలుష్యం ప్రతి సంవత్సరం దీపావళి సమయంలో తెరపైకి వస్తుందని గుర్తుచేశారు. చలికాలం ముగిసిన తర్వాత కాలుష్యం మళ్లీ మాయమవుతుందని వివరించారు. ఢిల్లీలోని వాయు కాలుష్యం నేపథ్యంలో బయటకు వెళ్లడం, వాకింగ్ చేయడం మానేశానని తెలిపారు. వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టులో వచ్చే సోమవారం విచారణ జరుగుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

# టిటిడి అధికారి అరెస్టు

(మొదటి పేజీ (తరువాయి)

కాంట్రాక్టులు ఇచ్చింది. అయితే సదరు డెయిరీలు పాలకు బదులుగా రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని సరఫరా చేసినట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. ఇలా సరఫరా చేసిన నెయ్యితో తయారు చేసిన 20 కోట్ల లడ్డూల్ని భక్తులకు పంపిణీ చేసినట్లు కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ఈ కేసులో తాజాగా మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాద్ లోని ఇంటికి వెళ్లి మరీ సిట్ విచారించింది. ఈ నేపథ్యంలో టీటీడీ ఉద్యోగి సుబ్రమణ్యాన్ని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ అరెస్టు చేసిన టీటీడీ జీఎం సుబ్రమణ్యాన్ని నెల్లూరు కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు పంపేందుకు సీబీఐ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటివరకూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ బయటి వ్యక్తుల్ని మాత్రమే టార్గెట్ చేస్తున్న సీబీఐ. ఇప్పుడు ఉన్నట్లుండి లోపలి అధికారుల్ని కూడా అరెస్టులు చేయడం సంచలనం రేపుతోంది. దీంతో తాజాగా విచారించిన వైవీ సుబ్బారెడ్డి, మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి వంటి వారిని కూడా అరెస్టు చేస్తారా అన్న చర్చ జరుగుతోంది.

# ప్రత్యక్ష పోరుకు సిద్ధం

(మొదటి పేజీ (తరువాయి)

పోరు తీవ్ర తరం చేయాలని నిర్దేశించారు. ఇప్పటికే సేకరించిన సంతకాలను గవర్నర్ కు సమర్పించేలా నిర్ణయించారు. ఇక.. మెడికల్ కాలేజీల పైన మలి విడత నిరసనల్లో భాగంగా జగన్ నంద్యాల లేదా రాజమండ్రి వేదికగా దీక్ష చేపట్టాలని భావిస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి సానుకూలత ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. తాజాగా మాజీ మంత్రి బొత్సా సైతం మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ కార్యా చరణ పైనా స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రజారోగ్యం ప్రభుత్వ చేతుల్లో ఉండాలే తప్ప ప్రైవేట్ చేతుల్లో పెట్టడం పేదలకు న్యాయం జరుగదని అన్నారు. పీపీపీ విధానంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అభిప్రాయాలు సంతకాల రూపేణా సేకరించి వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్ర గవర్నర్‌కు అందజేయనున్నట్లు వెల్లడించారు. జగన్ హయాంలో కేంద్రం తీసుకున్న పాలసీ ప్రకారం పేదవాళ్లు వైద్య విద్య చదువాలనే లక్ష్యంతో అన్ని జిల్లాలో మెడికల్ కళాశాలలను మంజూరు చేశారని గుర్తు చేశారు. వీటిలో 5 కళాశాలలు పూర్తికాగా మరో 12 కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను ప్రారంభించారని తెలిపారు. జగన్ ఎక్కడ మంచి పేరు వస్తుందన్న దుర్బుద్ధితో మెడికల్ కళాశాలలను పీపీపీ మోడల్‌ను తీసుకొచ్చారని ఆరోపించారు.

# దివ్యాంగులకూ రక్షణ



(మొదటి పేజీ (తరువాయి)

బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

# రైతులపై వైకాపా మొసలి కన్నీరు

(మొదటి పేజీ (తరువాయి)

ఉండేదో రైతులే చెబుతారని అన్నారు. రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ్ఞ÷ర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు. మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

# రాజధాని నిర్మాణం



(మొదటి పేజీ (తరువాయి)

స్విమ్స్‌లో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 'మా ఇంటి దైవం వేంకటేశ్వర స్వామి... మా ఇంటి నుంచి చూస్తే ఆయన నామాలు కనిపిస్తాయి' అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ కూడా వేంకటేశ్వర స్వామికి అప్రతిష్ట పాలు తెచ్చే పనిని చెయ్యనని.... ఎవరినీ చేయనివ్వనని స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వద్దకు ఎప్పుడు వెళ్ళినా క్యూ లైన్‌లోనే వెళతానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు... భక్తుడిగా వెళతానని సీఎం అన్నారు. కొందరు తప్పులు చేస్తారని.. తప్పు చేసిన వారికి ఇంకో జన్మలో శిక్ష ఉంటుందను కుంటారని.. అయితే తప్పు చేస్తే మాత్రం వేంకటేశ్వర స్వామి ఈ జన్మలోనే శిక్షిస్తారన్నారు. గడచిన ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన పరిస్థితులు లేవని విమర్శించారు. ఐదేళ్లు ఇక్కడ రైతులకు నరకాన్ని చూపించారన్నారు. వేంకటేశ్వర స్వామిని రైతులు నమ్ముకున్నారని.. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన ఈ ప్రాంత రైతులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ దేవాలయాన్ని రూ.260 కోట్లతో పూర్తి చేస్తామన్నారు. తిరుపతి ప్రాంగణం తరహాలోనే ఇక్కడ గుడిని నిర్మిస్తామని.. రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. దేవాలయాల నిర్మాణానికి దాతలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఆనందం, సంపద ప్రతి ఒక్కరికి అందించాలని వేంకటేశ్వర స్వామి ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవతల రాజధాని అమరావతి నమూనాగా ఈ అమరావతి ఉండాలని వేంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు తెలిపారు. రెండు దశల్లో రూ.260 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగనున్నాయి. ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం జరుగనుంది. మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనులు నిర్వహించనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం జరుగనుంది. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్‌ల నిర్మించనుండగా.. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి నారాయణ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు. ఇందులో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా.. దానిని రూ.36 కోట్లకు కుదించింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి.. ఆలయాన్ని 2014-19 నాటి ప్రణాళికను మించి సకల హంగులతో అభివృద్ధి చేసేందుకు అడుగు ముందుకేసింది.

# ఉద్యోగ పెన్షనర్లకు శుభవార్త

(మొదటి పేజీ (తరువాయి)

ముఖ్యమంత్రితో జరిగిన సమావేశాల్లో ప్రస్తావించారు. వారు లేవనెత్తిన అంశాల పరిష్కారం దిశగా ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని గతనెల 18న ముఖ్యమంత్రి ప్రకటించారు. తదనుగుణంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈరోజు కమిటీ కూర్పుపై నిర్ణయం తీసుకున్నారు. సీఎస్ విజయానంద్ నేతృత్వం వహించే ఈ కమిటీలో జిఎడి విభాగం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి, వ్యయ విభాగం కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఉద్యోగ సంఘాల ఇద్దరు ప్రతినిధులు ఉంటారు. ఈ కమిటీ 8 వారాల్లో ఇహెచ్ఎస్ పటిష్ట అమలుపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభమైన ఇహెచ్ఎస్ పథకంలో మొత్తం 23, 58,858 లబ్దిదారులున్నారు. వీరిలో 5,53,182 మంది ఉద్యోగులు, 2,29,964 మంది పింఛనుదారులు, 81,748 మంది కుటుంబ పింఛనుదారులతో పాటు వారి కుటుంబ సభ్యులున్నారు. ఈ పథకంపై అయ్యే ఖర్చులో ప్రభుత్వం మరియు లబ్దిదారులు చెరి సగం భరిస్తారు. సాలీనా దాదాపు రూ.350 కోట్ల మేర ఖర్చవుతోంది. గత నెలలో మంత్రుల బృందం మరియు ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వైద్య సేవలకోసం చేసిన ఖర్చును సకాలంలో చెల్లించకపోవడం, వివిధ వ్యాధుల ప్యాకేజీ ధరలను పెంచకపోవడం, ఇహెచ్ఎస్ కింద సేవలందించడానికి ఆసుపత్రుల నిరాసక్తత, పర్యవేక్షణ లోపం, ఫిర్యాదుల పరిష్కారం జరగకపోవడం, ఇహెచ్ఎస్ అమలుకోసం వినియోగిస్తున్న ఆన్‌లైన్ పోర్టల్ పరిమిత సామర్థ్యాన్ని ప్రస్తావించారు.

# రైతులు ఎట్టిపరిస్థితుల్లో నష్టపోకూడదు

## రెండు రోజుల్లో ధాన్యం బకాయిలు చెల్లించండి....అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో ఏ రైతు కూడా పండించిన పంటకు నష్టపోకూడదని, పంటలకు ధరలు తగ్గకుండా, కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్ల బకాయిలను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రబీ సీజన్‌లో 50.75 లక్షల టన్నుల ధాన్యం సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు గానూ రూ. 13,451 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని సీఎం దృష్టికి తెచ్చారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ, "చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు. ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుని రెండు రోజుల్లో చెల్లింపుల ప్రక్రియ పూర్తి చేయాలి. భారీ వర్షాలు పడతాయన్న హెచ్చరికల నేపథ్యంలో రైతులకు తగినన్ని గోనె సంచులు అందించాలి," అని ఆదేశించారు. పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తెచ్చిన కొత్త విధానాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు వివరించారు. దీంతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నుంచే కేంద్ర టెక్స్‌టైల్స్ కార్యదర్శి నీలం రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. కొత్త నిబంధనల వల్ల రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వర్ష సూచన ఉన్నందున త్వరగా పరిష్కరించాలని కోరారు. పత్తి కొనుగోళ్ల సమస్యపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, ఈ బాధ్యతలను కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలుకు అప్పగించాలని అధికారులకు సూచించారు. అరటి, జొన్న ధరల సమస్యల పరిష్కారానికి స్థానిక వ్యాపారులు, ఎగుమతిదారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతులను అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు.

**క్యాపిటల్ గెయిన్స్ మరో 2 ఏళ్లు పొడిగించాలి...**

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం అమరావతి పర్యటన ఉన్నందున క్యాపిటల్ గెయిన్స్ మరో 2 ఏళ్లు పొడిగించేలా కేంద్రాన్ని కోరాలని రైతులు సీఎం చంద్రబాబును కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించారు. రాజధాని అమరావతి రైతులతో సచివాలయం 5వ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్?లో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశానికి 80 మంది రైతులు హాజరు అయ్యారు. రైతుల సమస్యలపై కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్?లతో ప్రభుత్వం ఇప్పటికే త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఈ త్రిసభ్య కమిటీ 3 సార్లు భేటీ అయ్యింది. అయితే ఇప్పుడు ఈ రైతుల సమావేశంలో సమస్యల పరిష్కారంపై మరింత స్పష్టత వచ్చింది. రైతులకు ప్లాట్లు కేటాయింపు, జరీబు భూములు, ఎసైన్డ్ భూములకు సంబంధించి సమావేశంలో చర్చ జరిగింది. ఇంకా పరిష్కరించదగ్గ సమస్యలన్నింటినీ త్రిసభ్య కమిటీ పరిష్కరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ తరహాలో అమరావతి అభివృద్ధి చెందాలంటే 29 గ్రామాల పరిధి సరిపోదని సీఎం చంద్రబాబు అన్నారు. అదే జరిగితే ఓ మున్సిపాలిటీగా మాత్రమే అమరావతి ఉంటుందని అన్నారు. అమరావతి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే తాను తీసుకునే నిర్ణయాలకు రైతుల నుంచి కూడా మద్దతు కావాలని సీఎం చంద్రబాబు కోరారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులుగా మీపై అభిమానం, కృతజ్ఞత ఉన్నాయని తెలిపారు. రాజధానికి వ్యతిరేకంగా కొందరు కావాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అసత్య పోస్టులను కట్టడి చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. అమరావతి



ఉద్యమంలో భాగంగా అనేక జేఏసీలు వచ్చాయని, ఇప్పుడు రైతులంతా కలిసి అమరావతి డెవలప్?మెంట్ అసోసియేషన్ పేరుతో ఒక సంస్థ ఏర్పాటు చేసుకోవాలని సీఎం రాజధాని రైతులకు సూచించారు. అమరావతి రైతుల అభివృద్ధికి, భవిష్యత్తుకు తాను పూర్తి కమిట్?మెంట్?తో ఉన్నానని అన్నారు. మీకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం వెల్లడించారు. రైతులు కూడా తనకు పూర్తిగా సహకరించాలని కోరారు. రైతులు, జేఏసీ నేతలు సీఎం దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లారు. బిల్డింగ్?కి ఫ్లోర్ పర్సంటేజ్ ఎస్?ఎఫ్?ఐ పెంచాలని రైతులు కోరారు.

విజయవాడ, గుంటూరు కంటే అమరావతిలో తక్కువ ఉందని రైతులు సీఎం దృష్టికి తెచ్చారు. కరకట్ట బలోపేతం చేయాలని రైతులు చెప్పగా అది ప్రభుత్వం బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. బ్యాంకు లోన్ల కోసం వెళ్తే 30 సంవత్సరాల డాక్యుమెంట్?లు అడుగుతున్నారని రైతులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గత ఐదేళ్లలో రాజధాని రైతులు సుదీర్ఘ పోరాటం చేశారు. వారికి ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి" అని పురపాలక, సీఆర్డీఏ శాఖలను ఆదేశించారు. రైతుల ఇబ్బందులను స్వయంగా తెలుసుకునేందుకు త్వరలోనే వారితో సమావేశం కావాలని పురపాలక శాఖ మంత్రి నారాయణకు, ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వం కోసం త్యాగాలు చేసిన రైతులకు అదే స్థాయిలో సహకారం అందించడం మన బాధ్యత అని అన్నారు. ఇంకాఏమైనా అపరిష్కృత అంశాలు మిగిలి ఉంటే, వాటిని కేబినెట్ సమావేశం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే, అమరావతిలో నిలిచిపోయిన నిర్మాణాలను వేగంగా పూర్తిచేసేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. నిర్మాణాల వేగం, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అంతిమంగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పి. నారాయణతో పాటు సీఆర్డీఏ, పురపాలక శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతన్న మీ కోసం కార్యక్రమం ప్రారంభం

## టి.డి.పి.మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ..

**యాడికి, నవంబర్ 27 :**

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ వీధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో గురువారం టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ వ్యవసాయ సిబ్బందితో కలిసి రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించి, అనంతరం రైతుల ఇంటి వద్దకెళ్లి రైతులతో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసే ఐదు విధివిధానాలతో కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.

రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. సమాజంలో నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంటల మార్పిడి పాటించాలని రైతులకు తెలిపారు. రైతు పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం 13 వేల కోట్ల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సి.ఐ.ఐ. సదస్సులో ఎం.ఓ.యూ.లు కుదుర్చుకుందామని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కో రైతుకు 14 వేలవంతున 46 లక్షల 86 వేల838 మంది రైతు కుటుంబాలకు 6310 కోట్లు ఇచ్చామని తెలిపారు. పాడి రైతులకు అండగా పశుసంవర్ధక రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి పాలు, మాంస ఉత్పత్తికి తగిన చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగలక్ష్మి, రాంబాబు, రామా నాయక్, తెలుగుదేశం నాయకులు రాజశేఖర్ నాయుడు, మనోహర్ చౌదరి, దామినేని నరసింహ చౌదరి, విక్రమ్, మహమ్మద్ రఫీ, చిట్టపు చంద్రశేఖర్ రెడ్డి, చాంద్ బాషా, ఫైబర్ చందు, శ్రీనివాసులు నాయుడు, జె.సి. శంకర్, రైతులు కోడూరు సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, వెంకట నాయుడు, రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తున్న టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ టిడిపి నాయకులు రైతులు



రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తున్న టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ టిడిపి నాయకులు రైతులు

# సగర ఉప్పర వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆనంద్ రాజ్ ప్రమాణ స్వీకారం

**కనేకల్ నవంబర్ 27:**

కనేకల్ మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజ్ గురువారం ఆంధ్రప్రదేశ్ సగర ఉప్పర వెల్ఫేర్ ,డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం విజయవాడలో ని గొల్లపూడిలో బీసీ సంక్షేమ శాఖ భవనంలో బిసి శాఖ మంత్రి ఎస్.సవితమ్మను ఆనంద్ రాజ్,కనేకల్ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనంద్ రాజు మాట్లాడుతూ పని చేసిన వాళ్ళకి గుర్తించి గౌరవప్రదమైన పదవిని దించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి కనేకల్ తరఫున టిడిపి మండల మాజీ కన్వీనర్ లాలెప్ప, చాంద్ బాషా, ప్రభాకర్, ఈరప్ప, మహమ్మద్, అబ్దుల్ తదితరలు పాల్గొన్నారు.



మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన సగర ఉప్పర వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజ్



సగర ఉప్పర సంఘం వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ రాజ్‌ను అభినందిస్తున్న కనేకల్ టిడిపి నాయకులు



# వీఆర్‌కు యాడికి సీఐ ఈరన్న

**యాడికి, నవంబర్ 27 :**

యాడికి పోలీస్ స్టేషన్ సీఐ ఈరన్నను బుధవారం సాయంత్రం వీఆర్‌కు పంపుతూ పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆయన యాడికిలో విధులు నిర్వహించిన 16 నెలల వ్యవధిలోనే పలు ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ యాడికి పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ నిమిత్తం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.తమ పోలీసుల విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారులు ఫ్రెండ్లీ పోలీస్ అనే వ్యవస్థను ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమని, అయితే యాడికి పోలీస్ స్టేషన్లకు ప్రెస్ నాట్ అలౌడ్ అనే సూత్రం పాటించడం ఎంతవరకు సమంజసమని, విలేకరులతోనే ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని, విలేకరులతోనే ఈ విధంగా ప్రవర్తిస్తే పబ్లిక్‌తో ఏ విధంగా ఉంటారో మీరే ఆలోచించండి అని విలేకరులు ఎస్పీ జగదీష్‌కు ఫిర్యాదు చేయడం , మరో విలేఖరి పలు సమాచారాల కొరకు పోలీస్ స్టేషన్ నకు ఫోన్ చేయగా తమకు రాత్రి 10 గంటలపై న ఫోన్ చేస్తే సమాచారము అందిస్తామని చెప్పడం చాలా దారుణమని ఎస్పీ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు.

ఎస్పీ జగదీష్ ఆ రోజేమీరు కూడా రాజకీయాలు చేస్తున్నారా అని పోలీసులపై మండి పడడం గమనార్హం .

మీరు సగం సమాచారం విలేకరులకు తెలిపితే దానినే వారు వార్తగా రాస్తారని , పూర్తి సమాచారం తెలిపితే దానిని విశ్లేషించి రాస్తారని, అసలే సమాచారం తెలపకపోతే విలేకరులు వారికి తోచినది రాయడంతో పోలీసులు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అది స్థానిక పోలీసులకే నష్టమని ఆరోజే ఎస్పీ జగదీష్ పోలీసులను మందలించడం అందరిని ఆలోచింపజేసింది. ఇలా విలేకరులతో వ్యవహరించిన తీరు పలు అవినీతి ఆరోపణలు రావడంతో సీఐ వీరన్న విఆర్‌నకు పంపినట్లు సమాచారం. గురువారం అధికారిక సిమ్ కార్డ్, గన్, ఎస్సై రమణ కు అప్పగించి సీఐ ఈరన్న విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ప్రస్తుతానికి ఉన్నతాధికారులు పెద్ద వడుగూరు సీఐ రామసుబ్బయ్యకు యాడికి యుపిఎస్ సీఐ బాధ్యతలు అప్పగించారు.

# రైతన్నల అభ్యున్నతే టిడిపి ధ్యేయం

**కనేకల్ నవంబర్ 27:**

రైతన్న అభ్యున్నతే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బెణేకల్ గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ వైప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండలంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే రైతన్న మీకోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గించుకుని దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు భరోసా, పీఎం కిసాన్ రెండు విడుతల కింద ఇప్పటికే 14 వేల రూపాయలు రైతుల ఖాతాలోకి జమ చేసిందన్నారు. కాలేకుర్తి సుదర్శన్, బెణేకల్ రమేష్ చౌదరి తదితరు టిడిపి నాయకులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



బెణేకల్‌లో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

# అనంతపురంలో విషాదం

## డిప్యూటీ తహసిల్దార్ భార్య కుమారుడి అనుమానాస్పద మృతి ..

**అనంతపురం రూరల్, నవంబర్ 27 :**

అనంతపురం శారదానగర్‌లో గురువారం రాత్రి చోటుచేసుకున్న ఘటన కుటుంబాన్ని, కాలనీనంతా విషాదంలో ముంచేసింది.సత్యసాయి జిల్లా రామగిరిలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న రవి కుమార్ భార్య అమూల్య (30), ఆమె కుమారుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకుకి తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించగా, అమూల్య, కొడుకుతో సహా ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడడం గమనించి విస్తుబోయారు. డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో వన్‌టౌన్ పోలీసులు కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. తల్లీకొడుకులు మృతిచెందడానికి గల కారణాలపై స్పష్టత రాలేదు. కుటుంబ కలహాలా, మానసిక ఆవేదనా, లేక మరేదైనా బలమైన కారణమా అన్న కోణంలో పోలీసులు పరిశీలిస్తున్నారు. ఫోన్ రికార్డులు, ఫోరెన్సిక్ రిపోర్టులు, వ్యక్తిగత పరిణామాలను పరిశీలిస్తున్నారు. అమూల్య మరణం కుటుంబాన్ని చిదిమేసింది.ఇంత ఘోరం ఎందుకు జరిగింది" అంటూ బంధువులు కన్నీరుమున్నీరు కారుస్తున్నారు. నిజం వెలుగులోకి రావాలని, విచారణ జరగాలని వారు కోరుతున్నారు.



ఉరేసుకున్న అమూల్య, మృతి చెందిన చిన్నారి

# అరటిపంట పరిశీలన

## ఉద్యాన శాఖ అధికారిణి ఉమాదేవి..

**యాడికి, నవంబర్ 27 :**

యాడికి మండల పరిధిలోని రాయలచెరువు చందన లక్ష్మం పల్లి గ్రామాలలో గురువారం అరటిపంటలు ఉద్యాన శాఖ అధికారిణి ఉమాదేవి పరిశీలించి రైతులకు అవగాహన కలిగించారు. అరటి రెండవ పంట హార్వెస్టింగ్ జరుగుతున్న తోటలను సందర్శించారు. అరటిపంట ప్రస్తుతం లోకల్ ట్రేడర్స్ కిలో ఐదు నుంచి ఆరు రూపాయలకి కొనుగోలు చేస్తున్నారు, కానీ ఐఎన్ఐ, కమల్ ట్రేడర్స్ టన్ను 7500 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారు అని రైతులకు తెలిపారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారిణి చందన గ్రామంలో బనానా క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అరటిలో వచ్చు సిగటోక తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు ఇచ్చారు. సిగటోక ఆకు మచ్చ తెగులు, లక్షణాలు రకరకాలుగా ఉంటాయని ఆకులపై మొదట సమాంతర చిన్న చిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయని అవి క్రమేపి పెరిగి పెద్దవై బూడిద రంగులో కి వస్తాయి అని,ఈ మచ్చలు గోధుమ రంగులోకి మారి పరిమాణం పెద్దది గా మారి ఒకటి కి ఒకటి కలిసిపోయి ఆకులు ఎండిపోతాయని తెలిపారు. కిరణజన్య సంయోగ క్రియ అవసరమైన పచ్చదనం లేకపోవడం వల్ల మొక్కలు గెలలు వేసినప్పుడు అవి పండగక ముందే కాయలు రాలిపోతాయని తెలిపారు. తోటలో కలుపు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెగులు వ్యాప్తి మొదలైనప్పుడు మొదటి పిచికారి ప్రొపికోన జోల్ ఒక ఎంఎల్ లీటర్ నీటికి, రెండవ పిచికారి కార్బండజిం ం మంకోజెబ్ మిశ్రమం ఒక గ్రాము లీటర్ నీటికి, మూడవ పిచికారి ట్రైఫ్లోక్సీ స్ట్రోబిన్ ం ట్రైబ్యు కొనజోల్ 1.4 గ్రాములు లీటరు నీటికి, నాలుగో పిచికారి డైఫనో కొనజల్ ఒక ఎంఎల్ లీటర్ నీటికి పిచికారి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో రైతులు,చందన పి హెచ్ ఎ. జయ లక్ష్మి,రాయల చెరువు వి ఏ ఏ పవన్ పాల్గొన్నారు



అరటి రైతులకుఅవగాహన కలిగిస్తున్న ఉద్యాన శాఖ అధికారిణి ఉమాదేవి



అరటి రైతులకుఅవగాహన కలిగిస్తున్న ఉద్యాన శాఖ అధికారిణి ఉమాదేవి

# సివిల్స్ ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు పొడిగింపు

## 7న స్క్రీనింగ్ పరీక్ష

**అనంతపురం కల్చరల్, నవంబర్ 27:**

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు యూ.పి.యస్.సి. నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల అనంతపుం జిల్లాలోని వెనుకబడిన తరగతులు (బి.సి), షెడ్యూల్డ్ కులాలు (యస్.సి), షెడ్యూల్డ్ తెగలకు (యస్.టి) చెందిన అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బి.సి. స్టడీసర్కిల్, అనంతపురం సంచాలకులు తెలిపారు. దరఖాస్తులు స్వీకరణ గడువు డిసెంబరు 3వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. స్క్రీనింగ్ పరీక్ష 7వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు . అభ్యర్థులు డిసెంబరు 3వ తేదీలోపు బి.సి. స్టడీ సర్కిల్ అనంతపురం కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు. సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసే అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల లిస్టులు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (తల్లిదండ్రుల వార్షిక అదాయం రూ.1,00,000 లోపు మాత్రమే), లేదా తెలుపు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్కు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, కార్యాలయం లో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9550250770, 9704204905 ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు

# రోడ్డు ప్రమాదంలో వెలుగు సీసీకి తీవ్ర గాయాలు

## కళ్యాణదుర్గం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిసి మంజునాథ్..

**బెళుగుప్ప, నవంబర్ 27:**

బెళుగుప్ప మండలం గుండ్లపల్లి క్లస్టర్ వెలుగు సీసీగా పనిచేస్తున్న మంజునాథ్ గురువారం సాయంత్రం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో కళ్యాణదుర్గంకు వెళుతుండగా గుండ్లపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం సాయంత్రం వెలుగు సిసి మంజునాథ్ గుండ్లపల్లి క్లస్టర్‌లో విధులలో భాగంగా రికవరీకి వెళ్లి, పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో తిరుగు ప్రయాణంలో కళ్యాణదుర్గం వెళుతుండగా గుండ్లపల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు పాలయ్యాడు. అక్కడ వాహనదారులు గమనించి వెంటనే 108కు సమాచారం అందించడంతో గాయపడిన మంజునాథ ను చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే వెలుగు ఏపిఎం సురేఖ ఇతర సిబ్బంది కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంజునాథ్‌ను పరామర్శించారు.



కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెలుగు సిసి మంజునాథ్

# మహిళలు, బాలికలపై హింసను రూపుమాపాలి

## విద్యార్థులకు అవగాహన..

## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి..

**యాడికి., నవంబర్ 27 :**

మహిళలు, బాలికలపై హింసను రూపుమాపాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు సుధారాణి అన్నారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ. అరుణ కుమారి ఆధ్వర్యంలో "బేటి బచావో బేటి పడావో " నినాదంతో మిషన్ శక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినంలో భాగంగా గురువారం యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామ సమీపంలో ఉన్న కస్తూరబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా లీగల్ శాఖ అధికారి సుధారాణి మాట్లాడుతూ ముఖ్యంగా అమ్మాయిలకు హింస అంటే ఏమిటి అది కుటుంబ హింసనా లేదా సమాజ హింసనా మరి దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎలాంటి హెల్ప్ లైన్ నెంబర్లను ప్రవేశపెట్టింది దాని ద్వారా అందే సేవలను వివరించడం జరిగింది. (1098,181,100,) బాల్య వివాహాలు వాటి నష్టాల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కేజీబీవీ లో గల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు గురువారం నుండి డిసెంబర్ 12వ తేదీ వరకు అనంతపురం జిల్లాలో గల అన్ని కేజీబీవీ లలో కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి , జిల్లా బాలల పరిరక్షణ సమితి లీగల్ ఆఫీసర్ సంధ్యారాణి, కేజీబీవీ ఎస్‌ఓ నిర్మల, కౌన్సిలర్ సంధ్య, ఓ ఆర్ డబ్ల్యు రమాదేవి, ప్యారామెడికల్ మిషన్ శక్తి వన్ స్టాప్ రాజ్యలక్ష్మి చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ సుహాసిని, మరియు కేజీబీవీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు



కస్తూరిబా బాలికల పాఠశాలలో మహిళా విద్యా చట్టాలపై అవగాహన కలిగిస్తున్న జిల్లా బాలల పరిరక్షణ సమితి లీగల్ ఆఫీసర్లు సంధ్యారాణి.



విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న జిల్లా బాలల పరిరక్షణ సమితి లీగల్ ఆఫీసర్లు సంధ్యారాణి



## నేటి నుండి 19వ సామాజిక తనిఖీ ప్రారంభం

### ఎంపీడీవో జి.గంగాధర్..

**అగళి, నవంబర్ 27 :**
అగళి మండలంలో 19వ సామాజిక తనిఖీ నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పనుల వారిగా గుర్తింపు సంఖ్యలు వర్క్ వైజ్ రికార్డులను సామాజిక తనిఖీ బృందం డీఆర్పీలు సాంకేతిక, క్షేత్ర సహాయకుల నుండి స్వాధీనం చేసుకున్నారు. అందులో భాగంగా అగళి మండలంలో దాదాపుగా 855 పనులకు గాను రూ.10,30,33,857 ఖర్చు చేశారు. అన్ని శాఖల అధికారులతో కలిసి సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.గంగాధర్ తెలిపారు. శుక్రవారం మొదటి విడతగా ఇనగలూరు,హళ్లికెర రామనపల్లి గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టిన రైతులు,కూలీలు వివరాలు అందించి తనిఖీ బృందానికి సహకారం అందించాలని ఎంపీడీవో జి.గంగాధర్ కోరారు.

## మహిళ ఆత్మహత్య కేసులో ఐదుగురి అరెస్టు

### ఉప్పర్లపల్లి ఘటనపైఎస్ఐ సోమశేఖర్

**బత్తలపల్లి, నవంబర్ 27:**
కులం పేరుతో దూషించి, బహిరంగంగా అవమానించడం తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.?బత్తలపల్లి మండలం, ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన కూరే ప్రమీల ఈనెల 16వ తేదీన తన ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనకు కారణం.. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కులం పేరుతో ప్రమీలను తీవ్రంగా అవమానించడమేనని మృతురాలి కుమారుడు సంజీవ రాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్నదాని ప్రకారం, వడ్డె నెట్టికంటి కోడలు హేమావతి, ఆమె తల్లి రామాంజినమ్మ, బిల్లే ఓసూరప్ప, సుంకన్న, ఆదిలక్ష్మి అను ఐదుగురు కలిసి కులం పేరుతో మాట్లాడారని ప్రమీలను బజారులో ఇష్టానుసారం కాళ్లు, చేతులతో కొట్టి, అవమానించారు. ఈ అవమానాన్ని తట్టుకోలేక ప్రమీల ఆత్మహత్యకు చేస్తుందని, నిందితులైన ఐదుగురిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.



ముల్లకంపల మధ్య పడివున్న హర్షవర్ధన్ మృత దేహం

## అదృశ్యమైన బాలుడి హత్య

### హంతకుడు మేనమామ..

**తలుపుల , నవంబర్ 27:**
తలుపుల మండలం గరికప ల్లి చెందిన హర్షవర్ధన్ అనే నాలుగేళ్ల బాలుడు బుధవారం అదృశ్యమైన విషయం తెలిసింది. అయితే హర్షవర్ధన్ హత్య కు గురయ్యాడు.అతని మేనమామ ప్రసాద్ తన వెంట తీసుకువెళ్లి నంబూల పూలకుంట మండలం మరకొమ్మ దిన్నె ,జోకుల గ్రామాల మధ్య నిర్జీవ ప్రదేశంలో హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. గురువారం సత్యసాయి జిల్లా ఎస్పీ కదిరిలో విలేకరుల సమావేశంలో పోలీసులు మాట్లాడుతూ తమకు సమాచారం అందిన వెంటనే గరికపాటి చెందిన గంగాధర్ చంద్రకళ ఫిర్యాదు మేరకు వారి కుమారుడు ఆదృశ్యమైనట్లు కేసు నమోదు చేసుకున్నమన్నారు. దీనిపై విచారణ జరపగా కదిరి మండలం మూర్తి పల్లి చెందిన వారి సమీప బంధువు ప్రసాద్ పై అనుమానాలు రావడంతో ప్రత్యేక బృందం బృందాలతో దర్యాప్తు చేపట్టామన్నారు. గురువారం తెల్లవారుజామున 3 గంటలకు హర్షవర్ధన్ మృతదేహాన్ని మరకొమ్మ దీనే ,జోకుల గ్రామాల మధ్య స్వాధీనం చేసుకునామన్నారు. తమ దర్యాప్తులో ప్రసాద్ గత రెండు నెలలుగా గరికపల్లెకు వెళ్లి వస్తూ ఉండడం బుధవారం సైతం బాలుడు అదృశ్యమయ్యే ముందు కూడా గంగాధర్ ఇంటిలోనే ప్రసాద్ ఉన్నట్లు తెలిందన్నారు . అంగన్వాడీ కేంద్రం లో ఉన్న హర్షవర్ధన్ ను ప్రసాద్ తీసుకెళ్లినట్లు తేలిందన్నారు.దీంతో కదిరి రూరల్ సిఐ నాగేంద్ర ఆధ్వర్యంలో పోలీసు బృందాలు దర్యాప్తు ముమ్మరం చేశాయన్నారు. బాలుడు హర్షవర్ధన్ ను గొంతు నిలిపి హత్య చేసినట్లు గుర్తులు ఉన్నాయన్నారు.హంతకుడు ప్రసాద్ కు 12 సంవత్సరాల కుమారుడు ఉన్నాడని ఆ అబ్బాయికి బ్లడ్ క్యాన్సర్ ఉందని చికిత్స కోసం ఆర్థికంగా సహాయ పడాలని బావ గారైన గంగాధర్ ను కోరినట్లు గంగాధర్ చంద్ర కళలు తెలిపారు. అయితే తన చేతనైనంత వరకు ఆర్థిక సాయం అందించి నట్లు గంగాధర్ చెప్పారన్నారు . కాగా హంతకుడు ప్రసాద్‌ను త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు.

### రైతన్న మీకోసం కార్యక్రమంలో

# పంచసూత్ర ప్రణాళికపై అవగాహన

### మండల వ్యవసాయ అధికారి నాగరాజు..

**అగళి, నవంబర్ 27 :**
అగళి మండలం నరసంబూది, రావుడి, ఆర్‌జి పల్లి గ్రామాలలో గురువారం వ్యవసాయ ఇతర అనుబంధ శాఖల అధికారులు రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న వ్యవసాయ, ఉద్యానవన ,పట్టు,పాడి పరిశ్రమ శాఖలలో రైతులకి గల వివిధ రకాల పథకాలు, ప్రోత్సహకాలు గురించి వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చెప్పిన పంచసూత్రాలు నీటి భద్రత,



నరసంబూదిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు, రైతులు



ఆర్‌జి పల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,

డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాల గురించి రైతులకు చాలా వివరంగా తెలియజేయడం జరిగింది.ఈ పంచసూత్రాలు పాటిస్తూ,ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలు ప్రోత్సాహకాలు పొందడం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గించుకుని నాణ్యమైన అధిక దిగుబడి సాధించి అధిక రేట్లకు అమ్ముకుని అధిక లాభం పొందే అవకాశం ఉందని ఈ పద్ధతులను రైతులు అవలంబించి అధిక ఆదాయాన్ని పొందాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జిపల్లి సర్పంచ్ సన్నమ్మరంగయ్య, రైతులు ప్రజాప్రతినిధులు రైతు సేవా కేంద్ర సిబ్బంది శివ కుమార్, కృష్ణమూర్తి, ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడ దూడల ఉత్పత్తికి లింగ నిర్ధారణ వీర్య పథకం ఒక వరం

### ఈ టెక్నాలజీ వినియోగంతో రైతన్నలకు లాభాలు .. పశువుల ఆరోగ్యం, గర్భకోశ చికిత్స, పశుగ్రాసం సాగుపై శిక్షణ..

**బత్తలపల్లి, నవంబర్ 27:**
పశువుల పెంపకంలో రైతులకు కీలకమైన లాభాలను అందించే లక్ష్యంతో ఆడ దూడల ఉత్పత్తిని పెంచడానికి( సెక్స్ సార్టెడ్ సీమన్) లింగ నిర్ధారణ వీర్య పథకం ఒక వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఈవో వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం బత్తలపల్లి మండలం రాఘువంపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ సంయుక్తంగా రైతులకు పశుసంవర్ధక రంగంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రధానంగా సెక్స్ సార్టెడ్ సెమెన్ వినియోగం ద్వారా ఆడ దూడల ఉత్పత్తిని పెంచవచ్చునని, తద్వారా



రైతన్నలకు ఉచితంగా మినరల్ మిక్సర్ అందజేస్తున్న వైద్యాధికారులు



రైతన్నలకు ఉచితంగా మినరల్ మిక్సర్ అందజేస్తున్న వైద్యాధికారులు

మెరుగైన పాల దిగుబడిని సాధించేందుకు అవకాశాలు మెరుగుపడతాయని అధికారులు సూచించారు. ఈ శాస్త్రీయ పద్ధతులను ప్రతి రైతు తప్పక పాటించాలని సూచించారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ ఎస్. కే. గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ పశువుల సంతానోత్పత్తి పెరుగుదలకు అవసరమైన సమతుల ఆహారం, ఖనిజ మిశ్రమాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ప్రతి పశువుకు ప్రతి సంవత్సరం దూడ పుట్టేలా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పాల ఉత్పత్తిని స్థిరంగా కొనసాగించే విధానాన్ని వివరించారు. అనంతరం గ్రామంలోని పశువులకు ఉచితంగా ఆరోగ్య తనిఖీలు నిర్వహించి అవసరమైన మినరల్ మిక్సర్, హార్మోన్ ఇంజక్షన్లు, ఇతర మందులను చికిత్సలను అందించారు. అంతేకాకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాసం సాగు విస్తరణకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలని పశువులకు పోషక విలువలున్న ఆహారం అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్డిఏ ఈవో వెంకటేష్ తో పాటు ఏడి పద్మనాభన్, పశువైద్యాధికారి గుర్నాథ్ రెడ్డి, డాక్టర్ యునిస్, డాక్టర్ శ్రీకాంత్ తోపాటు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారుల దృష్టి

**ముదిగుబ్బ, నవంబర్ 27:**
ముదిగుబ్బ మండలంలోని పలు గ్రామాలు గురువారం ధర్మవరం ఆర్డీవో మహేష్ పలు గ్రామాలను సందర్శిస్తూ ప్రజా ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలు, సర్వే పనులపై సమగ్ర సమీక్ష చేపట్టారు. దొరిగల్లు, ముదిగుబ్బ గ్రామాలకు చేరుకున్న ఆర్డీవో, అక్కడి ప్రజల ఫిర్యాదులను ప్రత్యక్షంగా విని, వాటిని వెంటనే పరిశీలించారు. పిటిషనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఆలస్యం లేకుండా పరిష్కారం పొందాలని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిర్విరామంగా పరిశీలించాలని, ప్రతి కేసుకు స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇవ్వడం తప్పనిసరి అని అన్నారు. పర్యవేక్షణలో జాప్యం జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుంది
యనుములవారిపల్లి, నాగారెడ్డిపల్లి గ్రామాల్లో స్వామిత్వ పథకం అమలు ఎలా సాగుతోందో ఆర్డీవో ఖండాంతరంగా పరిశీలించారు. నోటీసుల పంపిణీ నుంచి సర్వే మ్యాప్ ల ఖచ్చితత్వంతో ప్రతి అంశాన్ని సమీక్షించారు. ప్రజలకు నమ్మకం కలిగే సేవ అందాలి" అని ఆర్డీవో మహేష్ సూచనల్లో పేర్కొన్నారు.
ప్రజలు ఈ పథకాన్ని ఉపయోగించుకొని భూసంబంధ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పర్యటనలో భాగంగా ముదిగుబ్బ తహసీల్దారు కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఆర్డీవో, రికార్డుల నిర్వహణ, పెండింగ్ ఫైళ్లను పరిశీలించారు. ముఖ్యంగా పిజిఆర్ఎస్ గ్రీవెన్సుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చూపకూడదని కఠినంగా ఆదేశించారు.
ఆర్డీవో స్వయంగా గ్రామాలను సందర్శించడం, పిటిషనర్లతో ప్రత్యక్షంగా మాట్లాడడం స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. గ్రామస్థులు తమ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



నాయకులతో చర్చిస్తున్న పరిశీలకులు

# హిందూపురం పట్టణ పరిశీలకులుగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**రొళ్ల, నవంబర్ 27 :**
హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్, నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్ కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ను నియమించారు. ఈమేరకు గురువారం పట్టణ అధ్యక్షులు వెంకటేష్‌తో కలిసి పట్టణ పరిధిలోని 55,,56,59,60 బూత్ నంబర్లకు సంబంధించి సమీక్షా



హిందూపురం నాయకులతో సమావేశమైన పరిశీలకులు



హిందూపురం నాయకులతో సమావేశమైన పరిశీలకులు

సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్నా మునిసిపాల్టీ ఎన్నికలు నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా పార్టీ అధిష్టానం ఎన్నికలు పరిశీలకులుగా నియమిస్తుంది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జి అమర్నాథ్, ముక్తార్ అహమద్,ఫకృద్దీన్, షైక్ అస్లాం,నాగరాజు, అబుబకర్, ఖాజా, బిలాల్ అమీన్, మహబూబ్ బాషా, బిలాల్, అమీన్, దాదాపీర్, యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ

# భక్తితోనే ముక్తి సాధ్యం

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..

**గుడిబండ ,నవంబర్ 27:**
ప్రతి ఒక్కరికి భక్తితోనే ముక్తి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని మోరుబాగలు గ్రామంలో గ్రామ దేవత అయిన కరియమ్మ దేవి నూతనంగా నిర్మించిన దేవాలయ ప్రారంభోత్సవంలో భాగంగా గురువారం జాతర మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి జలది ఉత్సవ, కుంకుమార్చన, పూలార్చన, నిర్వహించి రంగు రంగు పూలతో అలంకరించారు ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ గ్రామంలో దేవతా కార్యక్రమం చేపట్టడం వల్ల గ్రామంలో ప్రతి ఒక్కరు ఐక్యతగా ఉండి శాంతి వాతావరణం నెలకొల్పుకుంటుందన్నారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అలాగే గ్రామ పరిసర ప్రాంత ప్రజలు భక్తాదులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.అనంతరం భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప,తెదేపా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ నాయకులు పురుషోత్తం,బాలేపల్లి రాజు , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, సర్పంచ్ తిప్పేస్వామి, రాజేందర్, తిప్పన్న, ప్రేమ్ కుమార్, గిరిధర్, జగదీష్ హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**అమరాపురం,నవంబర్ 27:**
మండల పరిధిలో తమ్మడేపల్లి పంచాయతీ నాగోదపల్లి పంచాయితీ ఉపాధ్యక్షుడు ఎంజీరప్ప నూతన గృహప్రవేశానికి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరైనారు, వీరితోపాటు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ మండల కన్వీనర్ కృష్ణమూర్తి తెలుగుదేశం యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, ఎల్ఐసి నాగరాజు, తదితరులు ఉన్నారు,



నాగోనపల్లి గ్రామంలో నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మంజునాథ్ శివ రుద్రప్ప తదితరులు



తలుపులలో సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

## హంతకుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

### కొవ్వొత్తులతో సిపిఐ నాయకుల నిరసన..

**తలుపుల, నవంబర్ 27:**
మండల పరిధిలోని గరికిపల్లికి చెందిన హర్షవర్ధనను హత్య చేసిన అతని మేనమామ ప్రసాదును బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి తలుపులలోని నాలుగు రోడ్ల కూడలిలో సిపిఐ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొవొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య మాట్లాడుతూ తండ్రి లేకపోతే మేనమామే తండ్రిలా పిల్లలను దగ్గరకు తీసుకుని సంరక్షించి వారి ఆలనా పాలన చూసుకునే సమాజంలో బతుకుతున్న మనం చిన్న పిల్లలపై కక్ష గట్టి హత్య చేయడం దారుణం అన్నారు . అతని మేనమామ ప్రసాదును పోలీసులు బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేసి మరొకరు ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా చూడాలన్నారు. కుటుంబాల మధ్య స్పర్థలు ఉంటే పెద్దలతో మాట్లాడి పరిష్కరించు కోవాలన్నారు. ఎద్దుల రాముడు మాట్లాడుతూ చిన్న పిల్లవాడి చంపడానికి ఎలా చేతులు వచ్చాయని ప్రశ్నించారు. ం ఇలాంటి నేరగాళ్లను కఠినంగా శిక్షించి మరొకరు ఇలాంటి చర్యలకు భయపడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు హోసన్, సిద్ధయ్య, రమేష్, టిడిపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, రవి, కుటాల పవన్ లతో పాటు పాల్గొన్నారు.



తలుపులలో సిపిఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి..

**కోసిగి, నవంబర్ 27 :**
కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం నాడు ఆయన కోసిగి మండలం పరిధిలోని కందుకూరు గ్రామంలో పర్యటించారు. .గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కురువ రామిరెడ్డి సోదరుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు కుటుంబ సభ్యులు కూడా శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలికి శాలువాతోనూ పూలమాలతోనూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శేట్టి, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, సీనియర్ నాయకులు నాడిగేని తాయన్న,కోండగేనీ వీరారెడ్డి, పంపాపతి, నాడిగేని వీరారెడ్డి, నర్సారెడ్డి,వడ్డే రామయ్య, కందుకూరు రామన్న గౌడ్,చిన్న భూంపల్లి నరసింహులు, జంపాపురం నరసింహారెడ్డి, కామన్ దోడ్డి హనుమంతు,ఓంకార్, ఆర్లబండ రామాంజనేయులు, సల్మాన్ రాజు,మారేష్,దాదా ఉసేని తదితరులు పాల్గొన్నారు


కందుకూరులో ప్రచారం చేస్తున్న రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి

# రైతే దేశానికి వెన్నుముక

## రైతన్న మీ కోసం కార్యక్రమంలో టిడిపి నాయకులు..

**కౌతాళం, నవంబర్ 27:**
రైతే దేశానికి వెన్నుముక అని టిడిపి నేతలు అన్నారు. కౌతాళంలో జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాలకుర్తి దివాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్న బసప్ప మాట్లాడుతూ రైతును రాజును చేయడం కూటమి ప్రభుత్వం ధ్యేయం అని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య కార్యక్రమాలను సంక్షిప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహన కార్యదర్శి కొట్టరేష్ గౌడ్ , కుంబలూరు సర్పంచ్ వీరేష్, బిజెపి నాయకులు నబీ సాబ్, ఉరుకుంద సర్పంచ్ రవి, దమ్ములదిన్నె సర్పంచ్ రమేష్ గౌడ్, ఎరిగేరి మాజీ సర్పంచ్ శేఖర్, కామవరం మాజీ సర్పంచ్ రంగస్వామి, ఉరుకుంద మాజీ ఎంపిటిసి కురుగోడప్ప, సుదేకేరి మాజీ ఎంపిటిసి మరి స్వామి, తెలుగుదేశం సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రౌడూర్ అలీ సాబ్, రామచంద్ర, రాజబాబు నీలప్ప మంజునాథ రహిమాన్ సిద్దు శివప్ప గౌడ్ లక్ష్మయ్య సోమన్న నరసింహ కోడిగుడ్ల రామాంజి డెంగీ రఘురాం వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

# తెనాలి మధుర స్మృతులు ఎన్నటికీ మరువలేనివి

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ..

**తెనాలి, నవంబర్ 27:**
గడచిన ఐదు దశాబ్దాల కాలంలో వేరువేరు సందర్భాల్లో ఆంధ్ర ప్యారిస్ గా కీర్తి పొందిన తెనాలిలో గడిపిన క్షణాలు, ఇక్కడ వ్యక్తులతో పెను వేసుకున్న సాన్నిహిత్యం జీవితంలో ఎన్నటికీ మరువలేనివని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తెనాలి తో తనకు గల అనుబంధాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఎక్కడికి వచ్చిన వెంకయ్య నాయుడు ముందుగా మాజీ మంత్రి ఎడ్లపాటి వెంకట్రావు ఇంటికి వచ్చిన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. 1980 నుంచి తెనాలిలో ఆంధ్ర పత్రిక విలేకరిగా, పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో తెలుగు పండిట్ గా తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా నిమ్మరాజు గుర్తు చేశారు. ఆ సమయంలో వెంకయ్య నాయుడు బిజెపి ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా అనేకమార్లు తెనాలిలో పర్యటించారని అన్నారు. 1977 పార్లమెంటు ఎన్నికల్లో జనతా పార్టీ ఒంగోలు అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తొలిసారిగా తన స్వస్థలమైన అమ్మనబ్రోలు వచ్చినప్పుడు వెంకయ్య నాయుడు తొలిసారి తనకు పరిచయమైనారని తమ పరిచయం కొనసాగుతోందని చలపతిరావు తెలిపారు.



హులికన్విలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.
కంబదహాల్‌లో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప

### అన్నదాత సుఖీభవ పథకంతో

# రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

## టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..

**పెద్దకడబూరు, నవంబర్ 27 :**
అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో రైతన్న కోసం కార్యక్రమం టీడీపీ నాయకులు బీపీ ఈరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం కింద చేకూరిన లబ్ధిని రైతులకు వివరించారు. అలాగే హులికన్వి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, కంబదహాల్ గ్రామంలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, హెచ్. మురవణి గ్రామంలో సాగునీటి సంఘం అధ్యక్షులు ఈడిగ సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, యూనిట్ ఇన్ చార్జ్ దుమ్మల శివ, టీడీపీ నాయకులు జనార్ధన్, రామ్మూర్తి, రామలింగ, శ్రీనివాసులు, ఉప్పర వీరేష్, హనుమంతు, బీజేపీ నాయకులు వీరేష్, జాలవాడి గ్రామంలో డీలర్ శ్రీనివాసులు రైతన్న కోసం కార్యక్రమంలో భాగంగా రైతులను కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన అన్నదాత సుఖీభవ పథకం భరోసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతుల ఇంటింటికి వెళ్లి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ధర గురించి వివరించి, రైతుల సమస్యలు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ రైతు ప్రభుత్వంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వంలోనే రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హులికన్వి సత్యన్న, అయ్యప్ప, ఈరన్న, ఓబులేష్, హనుమాపురం రాజశేఖర్, పెద్దయ్య, రంగన్న, రాజు, ఓబులేష్, లోకదాస్, వెంకటేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



హెచ్ మురవణిలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు.
జాలవాడిలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటిన పవిత్ర

**పెద్దకడబూరు, నవంబర్ 27 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్.మురవణి గ్రామ జెడ్పీ పాఠశాలలో టెన్త్ చదువుతున్న పవిత్ర మాక్ అసెంబ్లీలో భాగంగా నిర్వహించిన పోటీలలో తాలూకా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీలోను పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాక్ అసెంబ్లీకి ఎన్నికైన విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు కలెక్టర్ డాక్టర్ సిరి, డీఈవో శ్యామ్యూల్ పాల్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం, మెమోంట్ అందుకున్నారు. రాష్ట్ర విద్యార్థి అసెంబ్లీలో ప్రతిభ చాటిన పవిత్రను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాముడు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.




మాక్ అసెంబ్లీలో పాల్గొన్న హెచ్ మురవణి జెడ్పీ విద్యారిని పవిత్ర. తండ్రితో పవిత్ర

# టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**కోసిగి, నవంబర్ 27:**
కోసిగి మండలం చిర్తనకల్లు గ్రామంలో గురువారం నాడు టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ అభిరూప్ , ఆదోని టీబీ సూపర్వైజర స్వరూప్, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసులు ,ఆశ ఏఎన్ఎం శ్రీనివాసులు, ఎంఎల్ హెచ్‌పి దేవి, ఆశ కార్యకం, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ అభిరుప్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుంది, .డాట్స్ పద్ధతిలో మందులు సక్రమంగా తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయమవుతుంది .రెండు వారాల నుంచి దగ్గు, సాయంత్రం జ్వరం రావడం, ఆకలి లేకపోవడం ,బరువు తగ్గడం ద గ్గినప్పుడు రక్తం చారలు ఉంటే గళ్ళ పరీక్ష చేయించుకోండి .ఉచితంగా ఆరు నెలలు మాత్రలు తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా పొందాలని తెలియజేశారు. అలాగే చిర్తన కల్లు గ్రామంలో కుష్టి వ్యాధిగ్రస్తులకు గుర్తించడం కోసం, అలాగే ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఇంటింటి సర్వే నిర్వహించారు.


కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

# చికిత్స పొందుతూ బాలుడి మృతి

## ఎస్సై నిరంజన్ రెడ్డి ..

**పెద్దకడబూరు, నవంబర్ 27 :**
పెద్దకడబూరు గ్రామానికి చెందిన వడ్డే ప్రవీణ్ కుమార్ (6) ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. ఈనెల 11న వడ్డే ప్రవీణ్ కుమార్ స్నానానికి వేడి నీరు తీసుకునే సమయంలో అనుకోకుండా మంటలు అంటుకున్నాయని వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన బాలుడిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారన్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు హెూమియో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారన్నారు. మృతుని తండ్రి వడ్డే నగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు.


వడ్డే ప్రవీణ్ కుమార్ ( ఫైల్ ఫోటో)

# 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి హాజరు

**ఢిల్లీ, నవంబర్ 27 :**
ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో జరుగనున్న 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు భారత సుప్రీం కోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ హాజరు కానున్నారని, వారిని ఢిల్లీ లో వారి గృహంలో కలసి ఆహ్వానించామని, వారు 3 జనవరి 2026 తెలుగు మహా సభల ప్రారంభోత్సవానికి వారు సతీ సమేతంగా హాజరు కానున్నట్లు వారు తెలిపారని పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాషను అజరామరం చేయడానికి అన్ని సంస్థలు కలసిపని చేయాలని, సంస్థా గతమైన వ్యవస్థను ఏర్పరచుకొని మాతృభాష తెలుగును ఉద్యమ స్ఫూర్తిగా రాబోయే తరాల వారికి అందించేటట్లు అందరూ పని చేయాలని జస్టిస్ శ్రీ నరసింహా అభిప్రాయ పడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# వెంకటగిరిలో రైతన్న మీకోసం కార్యక్రమం

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 27 :**
ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, సచివాలయంతో పాటు రైతు సేవ కేంద్రాలను సందర్శించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్, ఎల్ఎల్ సి ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్, అధికారులు, రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి . మాట్లాడుతున్న నాయకులు

# రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి ..

**కోసిగి, నవంబర్ 27 :**
రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు.గురువారం నాడు ఆయన కోసిగి మండలం కామనదొడ్డి గ్రామంలో వ్యవసాయ అధికారి ఎం. వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు అహర్నిశలు రైతుల కోసం ఆలోచిస్తూ వ్యవసాయం మరియు అనుబంధ శాఖలలో విప్లవాత్మక మార్పులు తీసుకొని రావడానికి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు పెంచడం , వ్యవసాయంలో టెక్నాలజీని ఉపయోగించటం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించడం, పాడి పరిశ్రమ మొదలగు అంశాలతో కూడిన పంచ సూత్రాలు ప్రవేశపెట్టడం జరిగిందని, రైతులు తాము పండించిన పంటలకు విలువను జోడిస్తే మంచి ఆదాయాన్ని పొందవచ్చునని ఆయన తెలిపారు. రాగులు, జొన్నలు, సద్దలు, కొర్రలు వంటి తృణధాన్యాలకు మళ్లీ డిమాండ్ వచ్చిందని రైతులు వాటిని పండించాలని ఈ పంటలకు తక్కువ నీటి లభ్యతతో పంటకాలం పూర్తవుతుందని, మనం కూడా వీటినే ఆహారంగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.
అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు 20 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికే 14 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని బహిరంగ మార్కెట్లో ఉల్లి ధర పడిపోయినప్పుడు క్వింటాకు 1200 రూపాయలు ఇచ్చి రైతుల దగ్గర ఉల్లి కొనుగోలు చేయడం జరిగిందని, ఉల్లి పూర్తిగా నష్టపోయిన రైతులకు హెక్టార్ కి 50 వేల రూపాయలు నష్టపరిహారం కూడా త్వరలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.. గ్రామాలలో ప్రతి ఇంటిలో పశు సంపదను పెంపొందించుకోవాలని తెలిపారు.
అంతకుముందు వ్యవసాయ శాఖకు సంబంధించి ఇప్పుడు అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించేందుకు ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు బి బాలవర్ధిరాజు , పశుసంవర్ధక శాఖలో అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించేందుకు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సంతోష్, టీ. బి.ఎల్ఎల్సీ ఏఈ రవి ప్రసాద్, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ఎం సి ఆర్ పి రాజయ్య బృందం మాట్లాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోసిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సారెడ్డి , సొసైటీ ప్రెసిడెంట్ అయ్యన్న, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్ అనంతసేనారెడ్డి , టిడిపి కర్నూలు పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి, కోసిగి టిడిపి మండల అధ్యక్షులు రామిరెడ్డి, టిడిపి మండల నాయకులు రామకృష్ణ, వెంకటేశు , వీరేష్, జ్ఞానేష్, కామన్ దొడ్డి గ్రామ టిడిపి నాయకులు దొడ్డన్న వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.


రైతన్న మీ కోసం కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి


ఇంటింటికి వెళ్లి రైతులకు ప్రభుత్వ పథకాలు విస్తరిస్తున్న మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి



# తిరుమల దేవాలయాన్ని దోచుకున్నారు

*మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ..*

**అమరావతి, నవంబర్ 27:**
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో వైసీపీ నాయకులు చేసిన అవినీతి, అక్రమాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి లాంటి వారు పవిత్ర దేవాలయాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సిట్ విచారణలో వాస్తవాలు బయటపడుతుండటంతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందని వ్యాఖ్యానించారు.
దేవినేని ఉమా మాట్లాడుతూ, తిరుమల శ్రీవారి పవిత్రతను దెబ్బతీయాలన్న తాడేపల్లి ప్యాలెస్ హిడెన్ అజెండాను వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి అమలు చేశారని ఆరోపించారు. పరకామణిలో భక్తులు ఇచ్చిన కానుకలను అడ్డగోలుగా దోచుకున్నారని, కల్తీ నెయ్యి, పరకామణి సహా మేము చేసిన పాపాలు ఒకటారెండా చెప్పడానికి అన్నట్లు కరుణాకర్ రెడ్డి వ్యవహారశైలి ఉందని విమర్శించారు. జగన్ రెడ్డి ప్రోత్సాహంతో టీటీడీలో వైవీ సుబ్బారెడ్డి కోట్లాది రూపాయల దోపిడికి పాల్పడ్డాడని, చేసిన పాపాలు, అక్రమాల నుంచి తప్పించుకునేందుకు సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి శ్రీరంగ నీతులు చెప్తున్నారని ధ్వజమెత్తారు. పవిత్రమైన స్వామి వారి సన్నిధిలో అన్యమత ప్రచారాలకు పాల్పడ్డారని, సుబ్బారెడ్డి టికెట్ల రేట్లు గురించి మాట్లాడిన మాటలు, కుటుంబ సభ్యులు జగన్ రెడ్డి రక్షకా గోవింద అంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీలో చేసిన పాపాలకు స్వామివారు మెట్లుదిగొచ్చి వైసీపీని 11 సీట్లకు మట్టికరిపించారని పేర్కొన్నారు.
వైవీ సుబ్బారెడ్డి గత అక్రమాలపై కూడా దేవినేని ఉమా వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు కొట్టేసిన 420 కేసులో జగన్ రెడ్డి సహా ముద్దాయిగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి కోట్లు దోచాడని, జగన్ అక్రమాస్తుల సీబీఐ, ఈడీ కేసుల్లో 4వ ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అని తెలిపారు. కల్తీ మద్యం కేసులో వైవీ సుబ్బారెడ్డి ఫోన్ సీజ్ చేసి విచారిస్తే మరెన్నో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని హెచ్చరించారు. సిట్ విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందని, ఇక ఈ అక్రమాలకు పాల్పడిన వారు ఎవరూ తప్పించుకోలేరని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

# దూసుకొస్తున్న 'దిత్వా' తుపాన్

**అమరావతి, నవంబర్ 27:**
నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాన్ కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రస్తుతానికి ఇది ట్రింకోమలీ(శ్రీలంక)కి 170 కి.మీ, పుదుచ్చేరికి 570 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 670 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. తుపాన్ గడిచిన 6 గంటల్లో 10 కి.మీ వేగంతో కదిలిందని తెలిపింది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందంది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. దీని ప్రభావంతో శని, ఆది, సోమవారాల్లో కోస్తా, రాయలసీమ ప్రాంతంలో అక్కడక్కడ భారీ వర్షాలు, కొన్నిచోట్ల అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం సాయంత్రం నుంచి కోస్తా తీరం వెంబడి గంటకు 50-70కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలు అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101 నెంబర్లు సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. శుక్రవారం గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిబారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పల్నాడు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదివారంప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిబారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## రోడ్డు ప్రమాదంలో వలస కూలీ మృతి

**ఉదయగిరి, నవంబర్ 26:**
గట్టుపల్లి-చింతలపాలెం ప్రాంతంలో జరిగిన దారుణ హత్య సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం తిరుగు ప్రయాణంలో 9వ మైలు సమీపంలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేషనల్ హైవే పై జరిగిన మరో విషాదకర ఘటనను గమనించారు. ఉత్తరాఖండ్ నుంచి వలసవచ్చి జీవనోపాధి కోసం పనిచేస్తున్న 21 మంది కార్మికులలో ఒకరైన దుక్కి రామ్ రాయ్ ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారక సంఘటనపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని శ్రద్ధగా పరిశీలించి, ప్రమాదానికి కారణమైన వాహనదారుడిని గుర్తించి పట్టుకునేందుకు తక్షణమే పోలీసు వ్యవస్థకు ఆదేశాలు జారీ చేశారు. నేరస్థుడిని పట్టుకోవడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

# వ్యవసాయం లాభసాటిగా పంచ సూత్రాలపై అవగాహన

### ఏవో అమర్నాథ్ రెడ్డి..

**దువ్వూరు, నవంబర్ 27:**
మండల పరిధిలోని కాన గూడూరు, కృష్ణంపల్లి గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడి ఖర్చులు తగ్గించాలని అనవసరమైన ఎరువులు పురుగు మందులు వాడరాదని అవసరం మేరకు వాడాలని భూసార పరీక్ష చేసి తద్వారా ఎరువులు వాడాలని, పురుగులు తెగులు, నివారణకు దాని ఉధృతిని బట్టి నివారణ చర్యలు తీసుకోవాలని సాగు దిగుబడి పెంచే సూక్ష్మ పోషకాలు,, నీటి పొదుపు వాడకానికి డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ ద్వారా నీటి అందించడం, సాగులో దిగుబడి పెంచే పద్ధతులకు ప్రభుత్వము అందించే పథకాలపై రైతులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు .
ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కింద ఏటా 20వేల రూపాయలు జమ చేస్తుందని రైతు కుటుంబానికి అందులో భాగంగా రెండు విడతల్లో 14 వేల రూపాయలు జమ అయిందని 90% సబ్సిడీతో డ్రిప్పు మరియు స్ప్రింగ్ కలర్లు అందిస్తుందని, ప్రభుత్వ మద్దతు ధరతో వరి కొనుగోలు కేంద్రము ఏర్పాటు చేస్తున్నారని నష్టపోయిన ఉల్లి పంటకు హెక్టర్ కు 50 వేల రూపాయలు చెల్లిస్తున్నారన్నారు. ఉద్యానవన పంటలు సాగు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు శోభారాణి, పూర్ణచంద్రరావు, మరియు రైతులు పాల్గొన్నారు.


రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలను తెలియజేస్తున్న ఏవో అమర్నాథ్ రెడ్డి

# ఐడల్ గంధర్వ పురస్కారాలు

**విశాఖపట్నం, నవంబర్ 27:**
మన అమెరికా తెలుగు సంఘం (మాటా) ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా 100వ వసంత వేడుక సందర్భంగా డాబా గార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో " ఐడల్ గంధర్వ జాతీయ అంతర్జాతీయ పురస్కార ప్రదానోత్సవం -2025 వైభవంగా జరిగింది. ముందుగా స్వర సామ్రాట్ డా.శరచ్చంద్ర సత్యసాయి గీతం" బ్రహ్మాండమంతయు" ఆలపించిరి.ఈ కార్యక్రమానికి మన అమెరికా తెలుగు సంఘం నుండి. దాము గేదల అధ్యక్షులు ,పి.నాగేశ్వరరావు సంచాలకులు ,బి.శ్రీమన్నారాయణ సంచాలకులు లక్ష్మీ నారాయణ సంచాలకులు రాంబాబు సంచాలకులు హాజరయ్యారు. స్వర సామ్రాట్ డా.టి.శరచ్చంద్ర సారథ్యంలో గంధర్వ గళ గీతామృతము జరిగింది. అతిథులందరు సత్యసాయి చిత్ర పటానికి జ్యోతిని వెలిగించారు.ఈ వేదిక పై ఆచార్య వి.బాలమోహన్ దాస్, డా.కె.వి.యస్.మూర్తి, చాట్ల బాబూరావు రెడ్డి, పంతుల లలిత,మైస ఎర్రన్న, ముద్దాడ స్వాతి జగన్ లు ఐడల్ గంధర్వ పురస్కారాలు -2025 అందుకున్నారు.ఈ సభకు అతిథులుగా ప్రముఖ సినీ నటి రోజా రమణి,లోకనాయిక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, దసపల్లా గ్రూప్ చైర్మన్ మండవ రాఘవేంద్రరావు హాజరయ్యారు . యార్లగడ్డ మాట్లాడుతూ సాహిత్యం, సంగీతం, సన్మానం మిళితమైన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు.శరచ్చంద్ర కృషిని కొనియాడారు.


పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న వైకాపా నేతలు బుట్టా శివ నీలకంఠ

# "కె.పి అండ్ సన్స్" పెట్రోల్ పంప్ ప్రారంభం

### వైకాపా నేతలు బుట్టా శివ నీలకంఠ, బుట్టా ప్రతుల ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 27:**
కర్నూలు రోడ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కే. సునీల్ కుమార్ ఏర్పాటు చేసిన "కె.పి అండ్ సన్స్" పెట్రోల్ పంప్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక భర్త బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,వ్యాపారవేత్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని, వేగవంతమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఆధునిక సదుపాయాలతో పెట్రోల్ పంప్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాంతీయులకు, ప్రయాణికులకు, రైతులకు ఈ పెట్రోల్ పంప్ ఎంతో సౌకర్యాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రాంత అభివృద్ధికి తోడ్పడే ఈ సేవా కార్యక్రమానికి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నూలు రోడ్ పరిసరాల్లో నూతన పెట్రోల్ పంప్ ప్రారంభం కావడం ప్రయాణికులకు మరింత సౌకర్యం కలిగిస్తుందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు




వైకాపా నేతలను సన్మానిస్తున్న దృశ్యం


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

# వరి పంట ఉత్పత్తి సాంకేతికాలపై రైతులకు శిక్షణ

### డా. ఎన్. కృష్ణ ప్రియ..

**దువ్వూరు, నవంబర్ 27:**
దువ్వూరు మండలం, సంగతితిమ్మయ్యపల్లె గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో డా. ఎన్. కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో వరి పంట ఉత్పత్తి సాంకేతికాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పప్పుదినుసుల పంటల్లో జిగురు అట్టలు వినియోగం పై సమూహ చర్చను నిర్వహించారు . గ్రామంలోని రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని నూతన సాంకేతికాలపై అవగాహన పొందారు. అలాగే యసి, యస్ పి ప్రాజెక్ట్ లో భాగంగా రైతులకు వై యమ్ యల్ -146 నువ్వుల విత్తనాలను పంపిణీ చేశారు.


భూపతి పాడె మోస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

# భూపతి మృతి పట్ల సీఎం చంద్రబాబు విచారం

*పాడే మోసి అంతక్రియలు జరిపిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్..*

**రామకుప్పం, నవంబర్ 26:**
రాష్ట్ర వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ వి.భూపతి బుధవారం సాయంత్రం కుప్పం మండలంలోని దేవరాజపురం గ్రామంలో విద్యుత్ తీగల తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం విధితమే. గురువారం సీఎం చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీ వీరాభిమాని భూపతి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీర్నమలలో వార్డు మెంబర్ , గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ప్రజలకు విశేష సేవలు అందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ భూపతి అంత్యక్రియలో పాల్గొని భావోద్వేగానికి గురై పాడే మోసి అంత్యక్రియల్లో కూటమినేతలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. ఆయన మృతి పట్ల పార్టీకి తీరని లోటని అన్నారు. యువ వయసులోనే టిడిపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించారన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. భూపతి మృతితో వీర్నమల విషాదఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ,ఆంజనేయ రెడ్డి, రామ్మూర్తి, చలపతి, చిన్న కృష్ణ, కృష్ణ నాయక్, కామరాజ్ నాయక్, విశ్వనాథ్, జయశంకర్, జైయి, గంట్లప్ప గౌడు, మహమ్మద్ రఫీ, పాండియన్ తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

### అధికారులందరూ అప్రమత్తంగా ఉండండి..
### జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు..

**నెల్లూరు, నవంబర్ 26:**
బంగాళాఖాతంలో మరో అల్పపీడనం కారణంగా జిల్లాలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1 వతేది వరకు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై గురువారం రాత్రి ..కందుకూర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, తదితరులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్సు లో ఆయన మాట్లాడుతూ.. వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఈ నెల 29, 30, డిసెంబర్ 1వతేది వరకు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే షెల్టర్స్ గుర్తించి మరమ్మత్తులు అవసరమైతే వెంటనే చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, పీఆర్, తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ..తగు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరికి సెలవులు మంజూరు చేయబడవని, జిల్లా అధికారులు తమ సిబ్బందికి కూడా సెలవులు మంజురుచేయవద్దని ఆయన అన్నారు.

# ఏకల్ గ్రామోతన్ ఫౌండేషన్ సర్టిఫికెట్లు పంపిణీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

### ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ..

**కౌతాళం, నవంబర్ 27:**
మండలం కేంద్రంలోని త్రిలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఏకల్ గ్రామోతన్ ఫౌండేషన్ తరపున శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రామీణ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకల్ గ్రామోతన్ తెలుగు రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండురంగారెడ్డి , ఏకల్ గ్రామం ఫౌండేషన్ కౌతాళం సెంటర్ అధ్యక్షులు మారుతి మోహన్ మాట్లాడుతూ ఏకల్ గ్రామోతన్ ఫౌండేషన్ తరపున తెలుగు రాష్ట్రాలలో 27 సెంటర్లు ప్రారంభించామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు సెంటర్లు ఉన్నాయన్నారు. కౌతాళం సెంటర్ కింద కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ విలేజ్ డెవలప్‌మెంట్ కోసం కౌతాళం సెంటర్ త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. కంప్యూటర్ శిక్షణ కేంద్రం త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ, పట్టణ హిందూ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణ, తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, కౌతాళం సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతి రాజు, కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ రాజానంద్, జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు వెంకన్న, కౌతాళం సెంటర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ చైతన్య , కురువ వీరేష్ , దాట్ల సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం


శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

# మానవత్వం చాటుకొన్న వైకాపా నాయకులు హాలుకూరు కాంతరాజు

## ప్రమాద క్షతగాత్రులు అంబులెన్సులో ఆసుపత్రికి తరలింపు ..

**రోళ్ల, నవంబర్ 27 :**
అర్ధరాత్రి 2 గంటల సమయంలో తుంకూర్ బెంగళూరు జాతీయ రహదారి మధ్యలో జరిగిన రోడ్ ప్రమాదంలో ఇద్దరు చావు బతుకులో ఉన్నవారిని అసమయంలో అటుగా వెళ్లుతున్న వైకాపా నాయకులు హాలకూరు కాంతరాజు అంబులెన్సుకు ఫోన్ చేసి వారిద్దరినీ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకొన్నారు. అర్ధరాత్రి సమయంలో తమకెందుకులే అనుకోని వెళ్లేవారు ఒక ఎత్తు అయితే అక్కడ జరిగిన సంఘటన ను అసమయంలో మొబైల్ లో వీడియో చేయడము ఫోటోలు తీయడం చేస్తుంటారు. కాని హాలకూరు కాంతరాజు మాత్రం అలాంటి సమయంలో వాళ్ళు ఎవరో ఏ ప్రాంతం తెలియదు అయినా కూడా దగ్గరుండి అంబులెన్స్ కి ఫోన్ చేసి తన స్నేహితులను పిలిపించుకుని చావు బతుకులో ఉన్న వాళ్ళిద్దరినీ హాస్పిటల్‌కి తరలించి అడ్మిన్ చేయించారు. వారి చికిత్స కోసం 2 లక్షల రూపాయల ఆసుపత్రిలో డిపాజిట్ చేసి తర్వాత పోలీసులకు పిలిపించుకుని వాళ్ల సహకారంతో తల్లిదండ్రులకు బంధువులకు ఫోన్ ద్వారా విషయం చెప్పి మానవత్వం చాటుకొన్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అయన అందించిన సేవలను కొనియాడుతున్నారు.



ప్రమాదాన్ని పరిశీలిస్తున్న హాలకూరు కాంతరాజు


అంబులెన్సులో క్షతగాత్రులను తరలిస్తున్న హాలకూరు కాంతరాజు

# బీసీ కులాలకు అమరావతిలో భవనాలు

## ఘనంగా సగర పాలక మండలి ప్రమాణ స్వీకారం.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత..

**విజయవాడ, నవంబర్ 27 :**
అన్ని బీసీ కులాలకు అమరావతిలో భవనాలు నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆయా బీసీ కులాల కార్పొరేషన్ పాలక మండలి నేతృత్వంలోనే ఆదరణ 3.0 నిధులు వినియోగించనున్నట్లు వెల్లడించారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో బీసీలను అన్ని రకాల వేధింపులకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. విజయవాడ నగరంలోని గొల్లపూడి బీసీ భవన్ లో సగర కార్పొరేషన్ పాలక మండలి ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీల కుల వృత్తులకు ఆర్థిక భరోసా కలిగించేలా ఆదరణ 3.0 పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని ఆయా బీసీ కార్పొరేషన్ల పాలక మండళ్ల నేతృత్వంలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

రాజ్యాధికారంలో బీసీలను భాగస్వామ్యం చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా నామినేటెడ్, ఇతర పదవుల కేటాయింపుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా అమరావతిలో అన్ని బీసీ కులాలకు భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడు గుర్రాల్లా పరుగులు తీయిస్తోందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ కూటమి విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూడలేక వైసీపీ విషం కక్కుతోందని, సోషల్ మీడియా, సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి సవిత మండిపడ్డారు. వైసీపీ విషపు ప్రచారాన్ని అడ్డుకోవాలని, ప్రజల్లో నిరంతరం ఉండి ప్రభుత్వం మంచిని వివరించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయిదేళ్ల కాలంలో బీసీలను జగన్ అన్ని రకాలుగా వేధించారని, తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. బీసీలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రధాన లక్ష్యమన్నారు.

టీడీపీ బీసీల పార్టీ అని, తాను టీడీపీలో ఉండడం వల్లే పార్టీకి అధ్యక్షున్ని కాగలిగానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బీసీ అయినప్పటికీ సీఎం చంద్రబాబు అందలమెక్కించారన్నారు. వైసీపీలో బీసీలు అధ్యక్షులు కాగలరా..? అని ప్రశ్నించారు. కార్యకర్తలకు ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు. కార్యకర్తలను విస్మరిస్తే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సంహించబోరన్నారు. అంతకుముందు సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్లతో మంత్రి సవిత సమక్షంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి, అధిక సంఖ్యలో సగర సామాజిక వర్గీయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి సవిత


సగర పాలక మండలి ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం



ఇంటింటా రైతన్న మీకోసం కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండల కన్వీనర్ కృష్ణమూర్తి డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంత

# తమ్మడేపల్లి రైతు సేవ కేంద్రంలో ఉలువలు పంపిణీ

## మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..

**అమరాపురం, నవంబర్ 27:**
మండల పరిధిలోని తమదేపల్లి రైతు సేవ కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ వీలైనంత మంది రైతులకు ఉలవలు అందించాలన్నారు. అదేవిధంగా నాగోనపల్లి గ్రామంలో రైతన్న మీకోసం ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, వ్యవసాయ అధికారి మంజునాథ్, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు, అను స్టూడియో హనుమంతు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, తెలుగు యువత నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, రైతు సేవా కేంద్రం అధికారులు శాఫియా, మహాలక్ష్మి, మోహన్ గ్రామ రైతులు పాల్గొన్నారు.


రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, వ్యవసాయాధికారి మంజునాథ్


కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, తెలుగుదేశం యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్

# రైతుల సంక్షేమానికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు

## మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..

**రోళ్ల, నవంబర్ 27 :**
ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలో భాగంగానే రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు అందిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. రోళ్ళ మండలం దాసప్పపాళ్యం గ్రామంలో గురువారం స్థానిక మండల నాయకులు, వ్యవసాయధికారులతో కలిసి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా ఇంటింటికి వెళ్లి అన్నదాత సుఖీభవ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్బంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు వచ్చాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం అదే గ్రామంలో టిడిపి నాయకులు నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, తహసీల్దార్ షేక్షావలి, వ్యవసాయధికారి వెంకటబ్రహ్మం,మండల కన్వీనర్ జి కె ఈరన్న,మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,మాజీ క్లస్టర్ ఇంచార్జి భరత్, క్లస్టర్ కో కన్వీనర్ మారుతీ,మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్, యూనిట్ ఇంచార్జ్ మీసేవ వెంకటేష్,నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి,వైస్ సర్పంచ్ రాజు, డీలర్ మంజునాథ్, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, శ్రీనివాస్, ఐటీడీపి అధ్యక్షులు నాగేంద్ర, నాయకులు బ్యాంకు బాలకృష్ణ రవికుమార్, రామచంద్రప్ప, రేవన్నా, సూర్యనారాయణ, గోవిందప్ప,అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


రైతులకు అన్నదాత సుఖీభవ పత్రాలను పంపిణీ చేస్తున్న గుండుమల తిప్పేస్వామి



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నాయకులను సన్మానించిన దృశ్యం. గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## అవాస్ ప్లష్ సర్వే వేగవంతం చేయండి.. ఎంపీడీఓ డి రామారావు ..

**అమరాపురం, నవంబర్ 27,**
ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని ఎంపీడీఓ డి.రామారావు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం లో గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,అసిస్టెంట్ ఇంజనీర్లు, వీరికి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అవాస్ ప్లస్ 2024 యాప్ అవాస్ సర్వేను వేగవంతం చేయాలన్నారు. స్వర్ణాంధ్ర డిజైన్ ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న వివిధ అభివృద్ధి నిర్మాణం పనులను ముమ్మరం చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులకు అందించే విధంగా గ్రామాల్లో సర్వేను చేపట్టాలన్నారు.గ్రామాల్లో తాగునిటీ సమస్యలు లేకుండా,వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు, ముమ్మరం చేసి, పరిసరాలను శుభ్రం చేయాలని వాటిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. .ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలకు సక్రమంగా అందించే విధంగా చూడాలన్నారు. గ్రామ కార్యదర్శులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. సూచనలు సలహాలు ,ఇళ్ళు లేని ప్రతి పేదవారిని గుర్తించి అవాజ్ యోజన పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి పేదవాడికి అందించేందుకు సంబంధిత శాఖ అధికారులు,సిబ్బంది చర్యలు చేపట్టాలని తెలిపారు. .కూలీలకు జాబ్ కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ా వివరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణంధ్ర డిజైన్ ప్లాన్ కో ఆర్డినేటర్ ఒంగోలు రమేష్,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు


మాట్లాడుతున్న ఎంపీడీవో రామారావు

# ఇసుక అక్రమ రవాణాపై దాడులు

## 3 ట్రాక్టర్లు, 2 టిప్పర్లు సీజ్..

**ముదిగుబ్బ, నవంబర్ 27:**
ధర్మవరం డివిజన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూశాఖ అధికారుల దూకుడు కొనసాగుతోంది. గురువారం ముదిగుబ్బ మండలం కొడవాండ్లపల్లి గ్రామంలో ధర్మవరం ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లు, రెండు టిప్పర్లను అధికారులు అదుపులోకి తీసుకొని ముదిగుబ్బ పోలీసులకు అప్పగించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ఆర్డీవో మహేష్ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించే వారిపట్ల ఎటువంటి సడలింపులు ఉండబోవని హెచ్చరించారు. పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి మొదటి సారి అపరాధ రుసుం విధించడం జరుగుతుందన్నారు.
ఈ దాడులతో అక్రమ రవాణాదారుల్లో ఆందోళన నెలకొంది. గ్రామాల్లో అక్రమ తవ్వకాలు, రవాణాను నిలువరించేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా మరిన్ని తనిఖీలు చేపట్టనున్నట్లు శాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్డీవో వెంట తహసిల్దార్ నారాయణస్వామి, విఆర్ఓ వీరయ్య ఇతర సిబ్బంది ఉన్నారు.



# ధర్మవరం విద్యార్థులకు మంత్రి సత్య కుమార్ 'వేతన సేవ'

## *1800 మంది విద్యార్థులకు రూ. 2.34 లక్షల పరీక్షా ఫీజు.. మంత్రి వ్యక్తిగత వేతనంతో చెల్లింపు..*

**ధర్మవరం, నవంబర్ 27:**
ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య %ు% వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 1800 మంది 10వ తరగతి విద్యార్థుల టెన్త్ పబ్లిక్ పరీక్షా ఫీజును పూర్తిగా తన వ్యక్తిగత నెలజీతం నుంచే భరించనున్నట్టు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. మొత్తం రూ. 2,34,000ను విద్యార్థుల పరీక్షా ఫీజుల కోసం సమర్పిస్తూ, విద్యా ప్రోత్సాహానికి ఆయన ఎంత ప్రాధాన్యం ఇస్తారో మరోసారి ప్రజలకు స్పష్టంచేశారు.
ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ కి అధికారిక లేఖను పంపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల వివరాలు, పరీక్షా ఫీజులను జమ చేయాల్సిన ప్రభుత్వ బ్యాంకు ఖాతా సమాచారం, అలాగే తుది ధృవీకరించిన పరీక్షా ఫీజు మొత్తాన్ని వెంటనే అందించాలని లేఖలో కోరుతూ, ఎలాంటి ఆలస్యం లేకుండా విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం చేరేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. మంత్రి ఈ నిర్ణయం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఉపశమనం కలిగించనుంది. చదువులో ఉన్నత లక్ష్యాలు సాధించాలనే విద్యార్థుల ఆశయాలకు ఇది మరింత బలాన్నిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణానికి అండగా నిలబడాలనే తపనతో సత్య కుమార్ యాదవ్ తీసుకున్న ఈ చర్య, ధర్మవరం నియోజకవర్గంలోని విద్యాభివృద్ధి, సామాజిక సేవ మరియు ప్రజాసంక్షేమ లక్ష్యాలకు మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది.

# దమ్మాలపాటి కౌషిక్ వివాహ వేడుకకు హాజరైన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, నవంబర్ 27:**
ఐటీడీపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి ఓం సాయి కృష్ణ కౌషిక్ వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులు కౌషిక్, హరిణిలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్‌కు సీఎం బాబు స్వాగతం

**మంగళగిరి, నవంబర్ 27:**
రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిన్నర్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉండవల్లిలోని సిఎం నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్ కు సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తో పాటు నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి స్వాగతం పలికారు. రేపు అమరావతిలో జరిగే బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన నిర్మలా సీతారామన్ ముఖ్యమంత్రితో ఆయన నివాసంలో భేటీ అయ్యారు.



# విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి



విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి పెరుగుతోంది విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో వస్తున్న 'వీడీ 14' సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో, 19వ శతాబ్దపు యదార్థ సంఘటనల ఆధారంగా ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'వీడీ 14' అనే వర్కింగ్ టైటిల్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇందులో స్టార్ కాస్టింగ్, టెక్నిషియన్స్ భాగం అవుతున్నారు. రెండున్నరేళ్లపాటు ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ మీద వర్క్ చేసిన రాహుల్.. సైలెంట్ గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. 'వీడీ 14' అనేది బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో రూపొందే పీరియాడిక్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ క్యారెక్టరైజేషన్, ఆయన గెటప్ చాలా కొత్తగా ఉంటాయని టాక్. ఇక ఈ సినిమాలో 'మమ్మీ' విలన్ ఆర్నాల్డ్ వోస్లూ నటిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. కనే మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఇప్పుడు ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

విజయ్ దేవరకొండ సినిమాలో సౌత్ ఆఫ్రికన్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఆయన ఇప్పటికే 'వీడీ 14' షూటింగ్ లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది. సెట్స్ లో తమిళ యాక్టర్ వినోద్ సాగర్, ఆర్నాల్డ్ కలిసి దిగిన ఓ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో హాలీవుడ్ స్టార్ ఈ సినిమాలో నటిస్తున్నారనే విషయం కన్ఫార్మ్ అయింది. ఆయన ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారో అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరిగిపోయింది.

# ట్రోలర్స్ ఇచ్చిపడేసింది



సెలబ్రెటీల లైఫ్ లో సోషల్ మీడియా పెద్ద పాత్ర పోషిస్తుంది. సినిమా సెలబ్రెటీలకు సోషల్ మీడియాలో ఎంత క్రేజ్ ఉంటుందో.. దాని వల్ల నష్టం కూడా అంతే ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా చాలా మంది సెలబ్రెటీలు, ముఖ్యంగా హీరోయిన్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతే కాదు హీరోయిన్స్ చాలా మంది లేనిపోని వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటారు. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్స్ ఓ రేంజ్‌లో ట్రోల్స్ చేస్తూ ఉంటారు. వివాదాస్పద కామెంట్స్ చేసో లేక, వింత డ్రస్సుల వల్లో ఎదో ఒకరకంగా ట్రోల్స్ కు గురవుతూ ఉంటారు. కొంతమంది హీరోయిన్స్ తమ డ్రస్సింగ్ కారణంగా ట్రోల్స్ బారిన పడుతూ ఉంటారు. మరికొంతమంది సర్జరీల విషయంలో ట్రోల్ చేస్తుంటారు తాజాగా ఓ హీరోయిన్ ను సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. సర్జరీల విషయంలో హీరోయిన్ పై ట్రోల్స్.. దానికి ఆ స్టార్ హీరోయిన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అందాల భామ శ్రుతీహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్ లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్‌లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆ తర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్‌గా రాణిస్తుంది శ్రుతిహాసన్.శ్రుతిహాసన్ అందం పై ట్రోల్స్ వినిపిస్తూ ఉంటాయి. ఆమె అందం కోసం సర్జరీ చేయించుకుందని.. అందుకే ఆమె ఇంత అందంగా ఉందని పలువురు ఆమె పై ట్రోల్స్ చేస్తున్నారు. తాజాగా ఆ ట్రోల్స్ పై స్పందించింది శ్రుతి.. రైనో ప్లాస్టి అనే సర్జరీ గురించి, అలాగే లిప్ ఫిల్లర్స్ గురించి మాట్లాడింది. ఇది నా శరీరం, నా ఇష్టం అలానే నాకు నచ్చిన నిర్ణయం నేను తీసుకుంటాను అని చెప్పుకొచ్చింది శృతిహాసన్.అలాగే రైనో ప్లాస్టి అనేది ముక్కుకు చేసే సర్జరీ.. అంది అందం కోసమే కాదు అంతకు ముందు నా ముక్కుకు గాయం అయ్యింది అనికోసమే సర్జరీ చేయించుకున్నా అని తెలిపింది శ్రుతి.


# వివాదాలు ఎదురవుతాయని ఊహించలేదు

కుటుంబ వివాదంపై స్పందించిన మంచు లక్ష్మి

తన కుటుంబంలో ఇలాంటి వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదని నటి మంచు లక్ష్మి స్పష్టం చేశారు. సినిమా ప్రచారాల కోసం ఇచ్చే ఇంటర్వ్యూలకు తప్ప, ప్రత్యేకంగా వ్యక్తిగత చర్చల కోసం మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపబోనని తెలిపారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె, తల్లి–సోదరి–కుమార్తెగా తన పాత్రల గురించి మాట్లాడుతూ, తల్లిగా మాత్రం తనను తాను 10కి 10 మార్కులు వేసుకుంటానని చెప్పింది. మంచు కుటుంబంలో జరిగిన విభేదాలపై కూడా ఆమె స్పందించారు. 'దేవుడు ప్రత్యక్షమై ఒక వరం కోరుకోమంటే... మా కుటుంబం మళ్లీ మునుపటిలాగే ఒక్కటిగా మారాలని మాత్రమే అడుగుతానని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ గొడవలు ఉండటం సహజమే అయినా, ఎంత విభేదాలు వచ్చినా చివరకు అందరూ కలిసే ఉండాలనే భావన మనసులో నిలిచి ఉండాలని ఆమె పేర్కొన్నారు. భారతీయ కుటుంబాల్లో మాత్రం కొన్ని సందర్భాల్లో కలహాలు జీవితాంతం విరిగిపోనివ్వాలని భావించే ధోరణి కనిపిస్తుందని, అది సరికాదని వ్యాఖ్యానించారు. 'చివరికి మనకుండేది రక్తసంబంధీకులే. కుటుంబాన్ని కలిసి ఉంచేందుకు అవసరమైన పోరాటం చేయాలిబీ దూరం పెంచుకోవడం మాత్రం ఎప్పుడూ సరైంది కాదని తెలిపారు. 'నేను ముంబయిలో ఉన్నాను. ఇక్కడి పరిస్థితులు తెలిసినా బాధపడలేదని కొందరు వార్తల్లో రాశారు. కానీ నేను పొందిన బాధను నాకు మాత్రమే తెలుసనని మంచు లక్ష్మి చెప్పారు. వివాదాలపై తాను మాట్లాడకపోవడంతో, కొందరు తమకు నచ్చినట్లుగా ఊహాగానాలు సృష్టించారని చెప్పారు. అది నా వ్యక్తిగత విషయం. ఇలాంటి సమస్యలు వస్తాయని నేను ఊహించలేదు. వాటిని చూసి షాక్ అయ్యాను. నా కుటుంబం గురించి నేను అనుకున్నది, ఆ పరిస్థితుల్లో నాకు కలిగిన బాధ బయటివాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదని భావించానని ఆమె వ్యాఖ్యానించారు.



# ఎల్లమ్మ సినిమా చేయడంలేదు..కీర్తి



సౌత్ ఇండియన్ స్టార్ నటి కీర్తి సురేష్ చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆమె చివరిగా నటించిన పెద్ద తెలుగు సినిమా మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'భోళా శంకర్'. ఆ తర్వాత 2025లో సుహాస్‌తో చేసిన ఉప్పు కప్పురంబు విడుదలైనప్పటికీ, ఆ చిత్రం వచ్చిన సంగతే చాలా మందికి తెలియకుండా పోయింది. అవకాశాలు తగ్గాయా? లేక ఆమెకే ఆసక్తి తగ్గిందా? అనేది స్పష్టంగా తెలియకపోయినా, కీర్తి సురేష్ కొంతకాలంగా తెలుగు సినిమాల్లో కనిపించలేదు. దాదాపు విరామం తర్వాత కీర్తి సురేష్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. దర్శకుడు చంద్రు రూపొందించిన ఈ లేడీ ఓరియెంటెడ్ మూవీ తెలుగులో కూడా విడుదల కానుంది. డైరెక్ట్ తెలుగు సినిమాతో కాకుండా, డబ్బింగ్ వెర్షన్‌తో తెలుగువారిని ఆకట్టుకోవడానికి కీర్తి సిద్ధమవుతోంది. తాజాగా రివాల్వర్ రీటా ప్రమోషన్ కోసం తెలుగులో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంలో సినిమా వివరాలతో పాటు రాబోయే ప్రాజెక్టుల గురించి కూడా కీర్తి సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒక రిపోర్టర్ చాలా కాలంగా ప్రచారంలో ఉన్న 'ఎల్లమ్మ' సినిమా గురించి ప్రశ్నించాడు. 'ఎల్లమ్మ సినిమాలో హీరోయిన్‌గా మీరు నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం నిజమేనా? అని అడిగాడు. దీనికి కీర్తి స్పష్టంగా స్పందిస్తూ లేదు... నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడం లేదని స్పష్టం చేసింది. 'ఎల్లమ్మ' చిత్రానికి కేవలం హీరోయిన్ ఎంపికలోనే కాదు, హీరో విషయంలో కూడా ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నాని, శర్వానంద్, నితిన్, బెల్లంకొండ శ్రీనివాస్ వంటపలువురు నటుల పేర్లు వినిపించగా, తాజాగా సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ పేరు కూడా చర్చలోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌లో నిజంగా ఎవరు హీరోగా నటిస్తారు, ఎవరు హీరోయిన్‌గా ఉంటారు అన్నది ఇంకా తెలియరాలేదు. హీరోయిన్‌గా కీర్తి సురేష్ లేదన్న సంగతి మాత్రం స్పష్టమైంది. ఇక ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుంది? నటీనటుల అధికారిక జాబితా ఎప్పుడెప్పుడు బయటకు వస్తుంది? అనేదానిపై మేకర్స్ నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని




రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్మాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇక సినిమా బాగుందని.. చాలా కాలం తర్వాత రామ్ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అంటున్నారు. రామ్ నటన సినిమాకే హైలైట్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఎట్టకేలకు రామ్ హిట్ కొట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు ప్రేక్షకులు. మొత్తానికి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి వచ్చాడు రామ్ పోతినేని.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.